# ధర్మఘంటి

జాతీయ తెలుగు దినపత్రిక

TELTEL/2012/47103

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 275 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | గురువారం 1 జనవరి 2026 | పేజీలు : 8 | వెల : 1

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar


### మూడేళ్ల కనిష్టానికి రష్యా ముడి చమురు దిగుమతులు

రష్యాకు చెందిన సంస్థలపై అమెరికా తాజా ఆంక్షల నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ నెలలో ఆ దేశం నుంచి చమురు దిగుమతులు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ ప్రకారం, భారత్‌లోకి రష్యా ముడి చమురు దిగుమతులు డిసెంబర్‌లో రోజుకు దాదాపు 1.2 మిలియన్(12 లక్షల) బ్యారెళ్లకు (బీపీడీ) తగ్గుతాయని అంచనా.

### తగ్గిన ఎటిఎంలు

బ్యాంక్‌లు ఎటిఎం కేంద్రాల సంఖ్యను కుదిస్తోన్నాయి. రిజర్వు బ్యాంక్ సమాచారం మేరకు.. ఆర్థిక సంవత్సరం 2024–25లో బ్యాంక్‌లు శాఖలను పెంచుకోగా.. మరోవైపు ఎటిఎం కేంద్రాలను మాత్రంగా తగ్గించుకున్నాయి. 2025 మార్చి 31 నాటికి దేశవ్యా ప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల ఎటిఎంలు 2,51,057కి తగ్గాయి. అంతక్రితం ఏడాది 2,53,417గా ఉన్నాయి. పలు ప్రభుత్వరంగ బ్యాంకులు విలీనం కావడంతో వీటి సంఖ్య తగ్గిపోయాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.




# నిధుల వరద తర్వాతే ఎన్నికలు

- ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ..
- అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం పూరిచేందుకు సిద్ధమవుతోంది
- విద్యార్థుల వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభం కాకముందే.. అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నట్లు సమాచారం
- జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగియడంతో ప్రస్తుతం ఇవి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి.
- జీహెచ్ఎంసీ మినహా మిగిలిన అన్ని పట్టణ సంస్థల్లో సుమారు 2,432 కోట్లు అభివృద్ధి పనులు ఈ నిధులతో జరగనున్నాయి
- కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయించి జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశం

తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కనుంది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం పూరిచేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు.. ఎన్నికలకు ముందే ఓటర్లను ఆకట్టుకునేలా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధుల వర్షం కురిపిస్తోంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అక్టోబరులోనే రూ. 2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన అన్ని పట్టణ సంస్థల్లో సుమారు 2,432 కోట్లు అభివృద్ధి పనులు ఈ నిధులతో జరగనున్నాయి. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయించి జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఇలా ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు ఎన్నికల వ్యూహాలతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పోరుకు సర్వం సిద్ధం చేస్తోంది

-3లో





## 2026లోనైనా మంచి పాలన అందించండి

- ఖర్గే న్యూయర్ విమర్శలు
- ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను
- వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి

# కేడర్‌లో జోష్ నింపిన కేసీఆర్

- సుదీర్ఘ విరామం తర్వాత మళ్ళీ రాజకీయ క్షేత్రంలో తనదైన శైలిలో గర్జించారు.
- రాజకీయాల్లో మునుపటి జోష్‌ను నింపుతూ పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడిన తీరు చర్చనీయాంశంగా మారింది
- ముఖ్యంగా ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించకుండానే, అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన సంధించిన విమర్శనాస్త్రాలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఎదుర్కొంటున్న వైఫల్యాలను ఎండగట్టిన ఆయన, ముఖ్యంగా ప్రజల ప్రాణధారమైన కృష్ణా జలాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తీవ్రంగా తప్పుబట్టారు.

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్ళీ రాజకీయ క్షేత్రంలో తనదైన శైలిలో గర్జించారు. తెలంగాణ రాజకీయాల్లో మునుపటి జోష్‌ను నింపుతూ పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడిన తీరు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించకుండానే, అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై - మిగతా3లో





తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త...

## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు విడుదల

- డిసెంబర్ నెలకు సంబంధించి రూ.713 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం
- పెండింగ్ బిల్లులు రూ.10 వేల కోట్లకు చేరడంతో ఆందోళన చేపట్టిన ఉద్యోగులు
- ఆగస్టు నుంచి ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో భాగంగా డిసెంబర్ నెలకు సంబంధించిన రూ.713 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఉద్యోగ - మిగతా3లో



## అమల్లోకి కొత్త ఇమ్మిగ్రేషన్

- గ్రీన్ కార్డ్ లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారికి కఠినమైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలను అమలు
- అమెరికా పౌరసత్వం లేని వారిపై దీని ప్రభావం నేరుగా పడుతుంది.
- సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం. అదే విధంగా అక్రమ చొరబాట్లను అరికట్టడం



## రిటైర్మెంట్ ముందు గొప్ప మనసు

- రూ.5 లక్షలతో విద్యార్థులకు విమాన యాత్ర!
- కర్ణాటకలో విద్యార్థులకు విమాన యాత్ర చేయించిన హెడ్మాస్టర్
- సొంత పొదుపు నుంచి రూ.5 లక్షలు ఖర్చు చేసిన ఉపాధ్యాయుడు
- తొలిసారి విమానం ఎక్కిన 24 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- రిటైర్మెంట్ ముందు స్ఫూర్తిదాయక చర్యకు పూనుకున్న బీరప్ప అందగి

# కొత్త ఏడాదిగా ఘన స్వాగతం

**2026 సంవత్సరానికి అట్టహాసంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్, భారత్‌తో పాటు పలు దేశాలు**

- వెలిగిపోయిన స్కై టవర్
- మొదటగా 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలు
- న్యూజిలాండ్ ఆక్లాండ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- వర్షం కురుస్తున్నా స్కై టవర్ నుంచి బాణసంచా కాల్పులు
- అందరికంటే ముందు కొత్త ఏడాదిని చూసిన కిరిబాటి దీవి
- న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లో పలుచోట్ల రద్దయిన వేడుకలు







పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

# సంపాదకీయం

## బ్రిటీషు ఇండియాలో భారత ప్రామాణిక కాలమానం అమలు

1906, జనవరి 1 నుండి భారతదేశంలో ఏకైక ప్రామాణిక సమయం అమలు కావడం ప్రారంభం అయింది. భారత దేశంలో అమలులో ఉన్న భిన్నాంశ కాలమానాన్ని ఖగోళకారుడు జాన్ గోల్డింగ్‌హామ్ స్థాపించాడని భావిస్తారు. భారత ప్రామాణిక కాలమానం భారతదేశ మంతటా పాటించే సమయం. ఇది గ్రీన్‌విచ్ సమయానికి ఐదున్నర గంటలు ముందు ఉంటుంది. బ్రిటీషు నావికుడు-ఖగోళకారుడు మైఖెల్ టాపింగ్ కృషి ఫలితంగా 1792లో, బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ అప్పటి మద్రాసులో మద్రాసు అబ్జర్వేటరీని ప్రారంభిం చింది. 1802లో భారత దేశంలో ఈస్టిండియా కంపెనీ అధికారిక ఖగోళ కారునిగా నియమితుడైన జాన్ గోల్డింగ్‌హామ్, గ్రీన్‌విచ్ ప్రామాణిక సమయానికి ఐదున్నర గంటలు ముందున్న మద్రాసు రేఖాంశంను స్థానిక ప్రామాణిక సమయంగా స్థిర పరిచాడు. దీనితో ప్రస్తుతము ఉపయోగిస్తున్న ప్రమాణిక సమయానికి అది ప్రాతిపదిక అయింది. అప్పటి వరకు ప్రామాణికంగా ఉపయోగిస్తున్న సమయంలో రోజు సూర్యోదయంతో ప్రారంభ మయ్యేది. అయితే కొత్త పద్ధతిలో రోజు అర్ధరాత్రి ప్రారంభ మవుతుంది. బొంబాయి నౌకాశ్రయములో నౌకా కార్యకలపాలకు సమయ పాలనా మద్దతును 1862లో స్థాపించబడిన కొలాబా అబ్జర్వేటరీ అందించేది. చరిత్రలో మొట్టమొదటగా ప్రామాణిక సమయం వివరణ భారతదేశంలో 4వ శతాబ్దపు భారతీయ ఖగోళశాస్త్ర ఆధారిత సూర్య సిద్ధాంతంలో ఇవ్వబడింది. దీనిలో భూమి గుండ్రంగా ఉందని ప్రతిపాదిస్తూ, ప్రైమ్ మెరీడియన్ లేదా “జీరో డిగ్రీల రేఖాంశం” అవంతీ నగరం ( ఉజ్జయినికి (23ళీ10ః58?చీ 75ళీ46ః38జు / ?23.18278ళీచీ 75.77722ళీ), పూర్వపు పేరు) , రోహితక ( కురుక్షేత్ర యుద్ధభూమి దగ్గరలోని నగరం రోహ్‌తక్) (28ళీ54ః చీ 76ళీ38ఃజు/ ?28.900ళీచీ 76.633ళీజు) గుండా వెళుతుందని నిర్వచించ బడింది. రోహితక, అవంతి నగరాలు (భూమధ్యరేఖ, 76ళీ తూ) , దేవతల ఆవాసమైన కైలాస పర్వతం (ఉత్తర ధృవం) గుండా వెళుతున్న సరళ రేఖపై ఉన్నాయి. సాధారణ ఉపయోగములో ఉన్న సమయమే గణించగల సమయము. ప్రాణంతో (ఒక శ్వాసకు పట్టే సమయం) ప్రారంభమై, ఆరు ప్రాణాలు ఒక విఘటిక లేదా పలం, 60 విఘటికలు ఒక ఘటిక, 60 ఘటికలు ఒక నక్షత్ర అహోరాత్రి, లేదా ఒక ఖగోళ దినంగా గణిస్తారు. ఒక నక్షత్ర మాసం లేదా ఖగోళ మాసంలో 30 అహోరాత్రులు లేదా రోజులు ఉంటాయి. ఒక రోజుకు 24 గంటలుగా పరిగణిస్తే, ఈ కాలమానంలోని అత్యంత చిన్న కొలత, ప్రాణం, లేదా ఒక ఉచ్ఛ్వాసనిశ్వాసం నాలుగు సెకన్లకు సమాన మవుతుంది. ఇది ఆధునిక వైద్యశాస్త్ర పరిశోధనలు సాధారణ ఉచ్ఛ్వాసనిశ్వాస పౌనపున్యంగా భావించే నిమిషానికి 15 శ్వాసలకు సరిపోతుంది. సూర్య సిద్ధాంతం, స్థానిక సమయము నుండి ఉజ్జయినీ ప్రామాణిక సమయాన్ని గణించే పద్ధతిని కూడా వివరించింది. భారతీయ కాలమానం చాలా ముందే ఈ ప్రగతిని సాధించినప్పటికీ, ప్రామాణిక సమయం, ఖగోళ శాస్త్రంలో తప్ప వేరెక్కడా విరివిగా ఉపయోగించ బడలేదు. భారతదేశాన్ని పరిపాలించిన రాజులు, తమ సామ్రాజ్యాలలో, చాలా వరకు భారతీయ పంచాంగం సహాయముతో గణించిన స్థానిక సమయాన్నే పాటించారు. పూర్వపు భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞులు ఉపయోగించే రోజు ఉజ్జయిని లోని ప్రైమ్ మెరీడియన్ వద్ద సూర్యుడు ఉదయించ డముతో ప్రారంభ మవుతుంది. అలా ప్రారంభ మయిన రోజు చిన్న చిన్న సమయ ఖండాలుగా విభజించ బడినది. 1884లో, వాషింగ్టన్, డి.సిలో జరిగిన అంతర్జాతీయ మెరిడియన్ సమావేశం ప్రపంచమంతటా ప్రామాణిక కాలమండలాలను వ్యవస్థీకరించింది. ఆ సమావేశంలో భారతదేశంలో రెండు కాల మండలాలు ఉండాలని నిర్ణయిం చింది. కలకత్తా తూర్పు 90 డిగ్రీల రేఖాంశంను, బొంబాయి తూర్పు 75డిగ్రీల రేఖాంశం ఉపయోగించేది. కలకత్తా సమయం గ్రీన్విచ్ కంటే 5 గంటల 30 నిమిషాల 21 సెకన్లు, బొంబాయి సమయం గ్రీన్విచ్ కంటే 4 గంటల 51 నిమిషాలు ముందు ఉండేట్టు నిర్ణయమైంది. 1880ల చివరికల్లా, చాలామటుకు రైల్వే కంపెనీలు రెండు కాలమండలాలకు మధ్యేమార్గంగా రైల్వే సమయంగా పేరొందిన మద్రాసు సమయంను ఉపయోగించడం ప్రారంభించాయి. అండమాన్ నికోబార్ దీవులు రాజధాని అయిన పోర్ట్ బ్లెయిర్ లో పోర్ట్ బ్లెయిర్ మీన్ టైం అనే మరొక ప్రత్యేక కాలమండలం స్థాపించ బడింది. పోర్ట్ బ్లెయిర్ సమయం, మద్రాసు సమయం కంటే 49 నిమిషాల 51 సెకన్లు ముందు ఉండేది. భారత ప్రామాణిక కాలమానాన్ని 82.5ళీతూర్పు రేఖాంశం ఆధారంగా లెక్కకడతారు. ఈ రేఖాంశం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాదు నగరం దగ్గరున్న మిర్జాపూర్ పట్టాణానికి కొంచెం పశ్చిమంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కాకినాడ నగరం మీదుగా వెళుతుంది. మిర్జాపూరు, యునై టెడ్ కింగ్‌డం యొక్క గ్రీన్‌విచ్ లోని రాయల్ అబ్జర్వేటరీల మధ్య రేఖాంశ అంతరం కచ్చితంగా 5 గంటల 30 నిమిషాలు. ఆధికారిక సమయపాలనా యంత్రాగం ఢిల్లీ లోని భారత జాతీయ భౌతిక ప్రయోగశాలకు సమయ పాలన బాధ్యతను అప్పగించినా, స్థానిక సమయాన్ని అలహాబాద్ అబ్జర్వేటరీ (25.15ళీ %చీ 82.5ళీ జు%) వద్ద ఉన్న గడియారి స్తంభం నుండి లెక్కకడతారు. భారతదేశంలో అనేక పట్టణాలు 1850లలో రైల్వేలు వచ్చిన తర్వాత కొద్ది సంవత్సరాలకు కూడా తమ సొంత స్థానిక సమయాన్నే ఉపయోగించేవి. రైల్వేల రాకతో ఒక సమైక్య ప్రామాణిక సమయం యొక్క ఆవశ్యకత ఏర్పడింది. అప్పటి బ్రిటీషు ఇండియాలోని రెండు ముఖ్యపట్టణాలైన బొంబాయి , కలకత్తాల స్థానిక సమయాలు ప్రాధాన్యత సంతరించు కున్నాయి. క్రమేణ వాటి చుట్టుపక్కల ప్రాంతాలు , సంస్థానాలు ఈ ప్రామాణిక సమయాన్ని అవలం బించాయి. 19వ శతాబ్దంలో గడియారాలను టెలిగ్రాఫు ద్వారా ఒకే సమయము ఉండేట్టు చేసేవారు (సింక్రొనైజ్) ఉదాహ రణకు రైల్వేలు తమ గడియా రాలని ప్రతిరోజూ ఒక నిర్ణీత సమయంలో ముఖ్య కార్యాలయం లేదా ప్రాంతీయ కార్యాలయం నుండి పంపే సమయ సంకేతం ద్వారా సింక్రొనైజ్ చేసేవారు. అయితే బ్రిటీషు ఇండియా 1905 వరకు అధికారికంగా ప్రామాణిక కాలమండలాలను నిర్ణయించ లేదు. 1905లో ఏకైక ప్రామాణిక సమయాన్ని స్థాపిస్తూ అలహా బాదుకు తూర్పుగా వెళ్ళే 82.5 డిగ్రీల తూర్పు రేఖాంశాన్ని భారత దేశ కేంద్ర మెరిడియన్ గా ఎంచు కున్నది. ఇది 1906, జనవరి 1 నుండి భారత దేశంతో పాటు శ్రీలంకలో కూడా అమలులోకి వచ్చింది. కానీ, కలకత్తా సమయంను మాత్రం 1948 వరకు అధికారికముగా, ప్రత్యేక కాలమండలంగానే నిర్వహించారు. 1925లో, టైం సింక్రొనైజేషన్ సంకేతాన్ని ఆమ్నిబస్ టెలిఫోన్ వ్యవస్థ ద్వారా, నియంత్రిత సర్క్యూట్ల ద్వారా కచ్చితమైన సమయం కావలసిన సంస్థలకు ప్రసారం చేసేవారు. ఈ పద్ధతి 1940ల వరకు కొనసాగింది. తర్వాత ప్రభుత్వ సమయ సంకేతా లను రేడియో ద్వారా ప్రసారం చెయ్యటం ప్రారంభించింది. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, భారత ప్రభుత్వం భారత ప్రామాణిక సమయాన్ని దేశం మొత్తానికి అధికారిక సమయంగా ప్రకటించింది. వాణిజ్య , అధికారిక ఉపయోగాల కోసం అధికారిక సమయ సంకేతాలు కొత్త ఢిల్లీలోని జాతీయ భౌతిక పరిశోధనశాల వద్ద ఉన్న సమయ, పౌన:పున్య ప్రామాణిక పరిశోధనశాల ద్వారా వెలువడ తాయి. ఈ సంకేతాలు విశ్వవ్యాప్త సమన్వయ సమయ మునకు మద్దతునిచ్చే ప్రపంచ వ్యాప్త గడియార వ్యవస్థతో అను సంధానించ బడిన అటామిక్ క్లాక్ ఆధారంగా వెలువడుతాయి. నిర్దిష్టమైన సమయాన్ని దేశ మంతటా ప్రభుత్వా ధీనంలో ఉన్న ఆలిండియా రేడియో , దూర దర్శన్ టెలివిజన్ నెట్‌వర్కుల ద్వారా ప్రసారం చేస్తారు. టెలిఫోన్ కంపెనీలు వినియోగదారులకు కచ్చితమైన సమయాన్ని తెలియ జేసేందుకు ప్రత్యేకంగా నియమిం చిన టెలిఫోన్ నంబర్లు టైం సర్వర్ మిర్రర్లకు అనుసంధా నించబడి ఉంటాయి. కచ్చితమైన సమయం తెలుసు కోవటానికి గణనీయంగా పెరుగు తున్న మరో ప్రాచుర్యమైన పద్ధతి గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (జి.పి.ఎస్) రిసీవర్లు.

# నూతన పరచుటకు అంగీకరిస్తే... ఆశీర్వదించబడతావు

## (నూతన సంవత్సరం - 2026 సందర్భంగా)

**ధర్మఘంట, డిసెంబర్ 31, హైదరాబాద్:**
నూతనం దేవునికి సంబంధించినది. దేవుడొక్కడే క్రొత్తవి చేయగలడు. ఎందుకనగా దేవుడు సృష్టికర్త దేవుడు చేసిన వాటిని మానవుడు మార్పులు, కూర్పులు చేసి క్రొత్తవిగా కనబడునట్లు చేస్తాడు. అంటే దేవుడు సృష్టించిన చెట్టులోని కొయ్యను తీసికొని మానవుడు వడ్రంగిగా కుర్చీనో, బల్లతో చేస్తాడు, కుర్చి, బల్ల కొత్తగా కనబడినను అందులోని కలప అంతకు ముందున్నదే కాబట్టి మానవుడు వున్న వాటిని తీసికొని కొన్ని వస్తువులు చేయగలడు. అందువలన మానవుడు నిర్మాణకుడే గాని సృష్టికర్తకాదు.. సృష్టికర్త శూన్యంలో నుండి నూతనమైన వాటిని సృష్టించే వాడు. మానవుడు వున్న వాటితో కొన్ని చేర్పులు చేసి వాటి, రూపు రేఖలు మార్చి, క్రొత్తవిగా కనబడునట్టు చేస్తాడు. అందుకే మహాజ్ఞాని సాలోమోను మునుపు ఉండినదే ఇక ఉండబోవునది, మనుపు జరిగినదే ఇక జరుగబోవునది, సూర్యుని క్రింద నూతనమైన దేదియు లేదు. ప్రసంగి 1:9 లో చెప్పబడినది. పంచ భూతాలతో చేసినదేదైనను మునుపు ఉండినదే. మనము దేనిని నిర్మించినను, చేసినను, మరుక్షణంలో పాతదై పోతుంది. కాలానికి క్రొత్తవి చేసే శక్తి లేకపోయినను. క్రొత్తవాటిని పాతవి చేసే శక్తి వుంది. కాలము దేనిని ముట్టుకొన్న పాతది అవుతుంది. క్రీస్తు దేనిని ముట్టినా నూతనమవుతుంది. క్రీస్తు దేవుడు గనుక పాత వాటిని క్రొత్తవిగా చేయగలడు. సమస్తాన్ని నూతన పరచగలడు. అపొస్తలుడైన పౌలు కొరింథీ సంఘానికి వ్రాస్తూ తన రెండవ పత్రికలో “కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను“ 2 కొరి 5:17 లో అంటూ క్రీస్తు యేసే పాత వాటిని క్రొత్తవిగా చేస్తాడన్నాడు.

ఒకే షరతు ఆ వ్యక్తి క్రీస్తు నందు ఉండాలి. వ్యక్తి విషయములో షరతు లేదు. ఎవడైనను సరే వానిని




రిజాయిస్ మినిస్ట్రీస్ ఫౌండర్, దైవజనురాలు శోభిక సల్వాది

నూతన సృష్టిగా చేయుటకు యేసుక్రీస్తు ప్రభువు భేషరతుగా యిష్టపడుతున్నాడు. నిన్ను నూతన సృష్టిగా చేయుటకు ఆయనకు యిష్టమే. కానీ నీవు క్రీస్తు నందు వుండుటకు యిష్టపడుతున్నావా ? మరియు అపొస్తలుడైన యోహాను. ప్రకటన గ్రంథములో, “అప్పుడు సింహాసనాసీనుడై యున్నవాడు. ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయు చున్నావని చెప్పెను; మరియు ఈ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు“ ప్రక 21:5 లో అంటూ ప్రత్యక్షీకరణలో వ్రాసాడు. సమస్తములను నూతన పరచుట పాత ప్రపంచములో సాధ్యము కాదు. కాబట్టి అపొస్తులుడైన యోహాను. ‘అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించి పోయెను“ అని ప్రక 21:1 లో ప్రస్తావించాడు. నూతన ఆకాశములో నూతన భూమిలో పాతని వుండవు మరో రకంగా చెప్పాలంటే పాపము లేని నూతన ప్రపంచము. మొదటి భూమి, మొదటి ఆకాశము గతించినవి. కారణము వాటిలో పాపము ప్రవేశించినది. పాపము యొక్క జీతము మరణము గనుక, మానవుడే కాదు సర్వ సృష్టియు గతించిపోవును. దేవుడు మానవుని ప్రేమించి, తన కుమారుడైన యేసుక్రీస్తు ప్రభువు మన కొరకు బలియైనందున, మన పాపానికి శిక్ష ఆయన మీద పడినది. ఆయన తన మరణము ద్వారా మానవుని రక్షించుటే కాక, నూతన మానవులు నివసించుటకు క్రొత్త ఆకాశాన్ని, క్రొత్త భూమిని చేశాడు. రెండవ మరణానికి నిర్దేశింపబడిన “పిరికివారును, అవిశ్వాసులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధికులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో, మండు గుండములో పాలు పొందుదురు“ (ప్రక 21:8), వీరికి నూతన ప్రపంచములో తావు లేదు. దేవుడు చేసిన యీ నూతన లోకములో “గొఱ్ఱెపిల్ల యొక్క జీవ గ్రంథమందు వ్రాయబడినవారే దానిలో ప్రవేశించుదురుగాని నిషిద్ధమైన దేదైనను, అసహ్యమైనదానిని, అబద్ధమైనదానిని జరిగించు వాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు“ ప్రక 21:27 లో, ఎన్నో సంవత్సరాలు నీ జీవితములో దొరలి పోయాయి. దేవుడు మరొక అవకాశంగా, అరుదైన తరుణంగా నూతన సంవత్సరాన్ని ప్రసాదించాడు. అంటే నీవు మారి నూతన పరచబడుటకు యేసు క్రీస్తు ప్రభువు తండ్రితో, ఈ సంవత్సరము కూడ ఉండనిమ్ము, అది ఫలించిన సరి. లేని యెడల నరికించి. వేయుముని అతనితో చెప్పెను” - లూకా 13:9లో, దేవుడు ఎంత ప్రేమగలవాడైననూ, కుమారుడైన క్రీస్తు యేసు ఎంత కరుణామయుడైనను, తీర్పరి గనుక కృప కాలముండగానే, ప్రభువు నిన్ను నూతన సృష్టిగా, నూతన పరచుటకు అంగీకరిస్తే... ఆశీర్వదించబడతావు. సమస్తమును నూతన పరిచే దేవుడు నిన్నును నూతన పరుస్తాడు.

# తెలుగువారికి బృహత్సంహితలు

# పానుగంటి సాక్షి వ్యాసాలు





పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటకకర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను “ఆంధ్రా అడిసన్” అంటారు. మరికొందరు ఆయనను “ఆంధ్రా షేక్స్పియర్” అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. “ పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి” అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి. పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహా రావును పాఠక లోకం ‘కవిశేఖరుడ’నీ, ‘అభినవ కాళి దాసు’ అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915-16 మధ్య ‘నాటక కవి’గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చుమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. “సాక్షి వ్యాసాలు” పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. “నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును” అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. “జంఘాలశాస్త్రి” అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్థభాసుర వచనరచనా విశారదులైన” మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము “పానుగంటి లక్ష్మీనరసింహారావు”గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశుల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాధునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాధుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... “నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును”. 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో జనవరి 1 న , 1940లో మరణించారు.

ధర్మఘంట

# 2026లోనైనా మంచి పాలన అందించండి

కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, "2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి" అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర వేడుకల ముందు రోజు ఎక్స్ వేదికగా ఖర్గే సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందులో ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 2025లో ఉద్యమించిన రెండు ప్రధాన అంశాలు- ఎంఎన్ఆర్ఈజీఏ ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ విషయాలను గుర్తు చేశారు.



**కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బ!**

దేశంలో పేదల పని చేసే హక్కును, ప్రజల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఎంఎన్ఆర్ఈజీఏను రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడం ద్వారా కోట్లాది పేదల జీవనాధారాన్ని దెబ్బతీశారని అన్నారు. అలాగే సరైన సన్నాహాలు లేకుండా, బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల లక్షలాది మందికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు.

**రాష్ట్రాలపై భారం**

ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025పై కూడా ఖర్గే అభ్యంతరం తెలిపారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కి పెంచినప్పటికీ, మహాత్మా గాంధీ పేరు తొలగించడం, కేంద్ర-రాష్ట్రాల మధ్య 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం పెంచుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది.

**1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం**

ఆర్థిక అంశాలపై కూడా ఖర్గే తీవ్రంగా స్పందించారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చరిత్రలో తొలిసారిగా 91 మార్కును తాకిందని గుర్తు చేశారు. రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లు విక్రయించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని, టాప్ 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. యువ నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, పేపర్ లీక్ మాఫియా ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు.

**ప్రధాని మోదీ మౌనమెందుకు?**

అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రధాని మోదీపై ఖర్గే పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు వేశారు. భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని పలుమార్లు చెప్పారని, తాజాగా చైనా కూడా అలాంటి ప్రకటనలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ విషయాలపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. మణిపూర్ పరిస్థితి, ద్రవ్యోల్బణం, జీఎస్టీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, ఢిల్లీతో పాటు ఉత్తర భారతంలో వాయు కాలుష్యం, పర్యావరణ నాశనం వంటి అంశాలను కూడా ఖర్గే తన ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. "2025లో కూడా బీజేపీ దోపిడీ, అవినీతి, చెడు పాలన దేశ ప్రజలపై భారంగా నిలిచాయి"అని వ్యాఖ్యానించారు.

**స్పష్టమైన సంస్కరణల ఫలితం: బీజేపీ**

అయితే ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ స్పందించింది. భారతీయ జనాత పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ, "భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది నినాదాలతో కాదు, మోదీ ప్రభుత్వం చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితం. కాంగ్రెస్ పాలనలో విధాన స్థబ్దత ఉంటే, మోదీ ప్రభుత్వం విధాన అమలుతో ఫలితాలు చూపింది" అని ఖర్గే ఆరోపణలను తిప్పికొట్టారు.

# అమల్లోకి కొత్త ఇమ్మిగ్రేషన్

**న్యూఢిల్లీ :** అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం గ్రీన్ కార్డ్ హోల్డర్లకు, అంటే అమెరికాలో శాశ్వత నివాసం ఉన్నవారికి.. అలాగే గ్రీన్ కార్డ్ లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారికి కఠినమైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలను అమలు చేసింది. ఈ నిబంధనల వల్ల అమెరికాలో నివసిస్తున్న పౌరులు కానివారి కష్టాలు పెరగనున్నాయి. అమెరికా పౌరసత్వం లేని వారిపై దీని ప్రభావం నేరుగా పడుతుంది. అమెరికా ప్రభుత్వం ప్రకారం ఈ కొత్త నిబంధనల ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం. అదే విధంగా అక్రమ చొరబాట్లను అరికట్టడం. మీరు కూడా అమెరికాలో నివసిస్తూ, అమెరికా పౌరసత్వం లేనివారైతే ఈ నిబంధనల గురించి తెలుసుకోవడం మీకు చాలా ముఖ్యం. అమెరికాలో శాశ్వత నివాసం ఉంటున్న గ్రీన్ కార్డ్ హోల్డర్లకు సైతం ట్రంప్ నిర్ణయాలతో తలనొప్పులు తప్పడం లేదు. అమెరికా ప్రభుత్వం ఈ కొత్త ఇమ్మిగ్రేషన్ నిబంధనలను దేశవ్యాప్తంగా డిసెంబర్ 26, 2025 నుంచి అమలు చేసింది. ఈ నిబంధనల ప్రకారం అమెరికా పౌరసత్వం లేని వారు, గ్రీన్ కార్డ్ హోల్డర్లతో సహా ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. కొత్త నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి అమెరికా నుండి బయటకు వెళ్లి తిరిగి దేశంలోకి ప్రవేశిస్తే, అతను బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా వెళ్లాల్సి ఉంటుంది. అంటే, అమెరికాలో నివసిస్తున్న పౌరులు కాని వారందరి గుర్తింపు ఇకనుంచి డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. ఇందులో వేలిముద్రలు, ఫోటోలు ఉంటాయిగతంలో అమెరికాలో 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, వృద్ధులకు బయోమెట్రిక్ ప్రక్రియ నుండి మినహాయింపు ఉండేది. దేశంలోకి ప్రవేశించేటప్పుడు లేదా బయటకు వెళ్ళేటప్పుడు వారికి వేలిముద్రలు ఇవ్వడం, ఫోటో తీయించుకోవడం అవసరం లేదు. కానీ కొత్త నిబంధనల అమలులోకి వచ్చాక ఈ మినహాయింపు రద్దు చేశారు. ఇప్పుడు ప్రతి వయస్సు వారు బయోమెట్రిక్ ప్రక్రియ ద్వారా వెళ్ళవలసి ఉంటుందికొత్త నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ, ఇప్పుడు ఏ వ్యక్తి అయినా అమెరికాలోకి ప్రవేశించినా.. దేశం నుంచి బయటకు వెళ్ళేటప్పుడు రెండు సందర్భాలలోనూ బయోమెట్రిక్ విధానం ద్వారా మాత్రమే వెళ్లే వీలుంటుంది. గతంలో ఈ నిబంధన దేశంలోకి ప్రవేశించేటప్పుడు మాత్రమే వర్తించేది. ఎవరు ఎంతకాలం అమెరికాలో ఉన్నారు. ఎప్పుడు దేశం నుండి బయటకు వెళ్లారనే విషయాలను తెలుసుకోవడం దీని ఉద్దేశ్యం. దాంతోపాటు అక్రమ చొరబాట్లు, గడువు ముగిసినా అమెరికాలో ఉండే వీలు లేకుండా పోతుంది.



**ఎక్కువ కాలం బయట ఉంటే గ్రీన్ కార్డ్‌కు ప్రమాదం**

ఒకవేళ గ్రీన్ కార్డ్ హోల్డర్ ఒక సంవత్సరం కంటే ఎక్కువ రోజు అమెరికా బయట ఉంటే, వారి గ్రీన్ కార్డ్ స్టేటస్‌కు ముప్పు పొంచి ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పుడు అధికారులు వ్యక్తి ప్రయాణ రికార్డులను కూడా పరిశీలిస్తారు. అంటే వారు ఎన్నిసార్లు అమెరికా నుండి బయటకు వెళ్లారు. ఎప్పుడు దేశంలోకి తిరిగి వచ్చారనేది చూస్తారు. కొత్త రూల్స్ ప్రకారం, ఒక వ్యక్తికి అమెరికాకు పరిమిత కాల వ్యవధి వీసా లభించి, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో నివసిస్తే, డిజిటల్ వ్యవస్థ ద్వారా వెంటనే అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకుంటారు.

# కొత్త ఏడాదిగా ఘన స్వాగతం

**న్యూఢిల్లీ :** 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలుప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్యాలెండర్ మారుతున్న వేళ.. కిరిబాటి దీవుల తర్వాత న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం 2026కు ఘన స్వాగతం పలికింది. అక్కడి స్థానిక సమయం ప్రకారం గడియారం ముల్లు 12 దాటగానే.. ఆక్లాండ్ నడిబొడ్డున ఉన్న న్యూజిలాండ్ ఎత్తైన కట్టడం 'స్కై టవర్' బాణసంచా వెలుగులతో మెరిసిపోయింది. సుమారు 5 నిమిషాల పాటు సాగిన ఈ కనువిందులో 3,500 రకాల బాణసంచాను స్కై టవర్ అంతస్తుల నుంచి కాల్చారు. అయితే, అక్కడి వాతావరణం వేడుకలకు కాస్త ఆటంకం కలిగించింది. భారీ వర్షం, ఉరుముల సూచన ఉండటంతో న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లోని పలు చిన్న కమ్యూనిటీ ఈవెంట్లను రద్దు చేశారు. అయినా ప్రధాన వేడుకలు మాత్రం వర్షంలోనే కొనసాగాయి. ఆక్లాండ్ కంటే ముందే, పసిఫిక్ మహాసముద్రంలోని మారుమూల దేశమైన 'కిరిబాటి'లోని ఓ అటోల్ (కిరితిమతి దీవి) ప్రపంచంలోనే తొలిసారిగా 2026లోకి అడుగుపెట్టింది. అక్కడి అనుభవాన్ని ఓ పర్యాటకుడు వివరిస్తూ.. "శాటిలైట్లు లేవు, మనుషుల జాడ లేదు, చిమ్మచీకటి, లెక్కలేనన్ని పీతలు మాత్రమే ఉన్నాయి" అంటూ ప్రకృతి ఒడిలో న్యూ ఇయర్ జరుపుకున్నట్లు తెలిపారు. ఇక 600 మంది జనాభా మాత్రమే ఉండే న్యూజిలాండ్ చాతం ఐలాండ్‌లోనూ కొత్త ఏడాది సంబరాలు జరిగాయి. తెల్లవార్లూ తమ బృందం వేడుకలు చేసుకుంటుందని అక్కడి ఓ హోటల్ యజమాని పేర్కొన్నారు. ప్రపంచంలోని తూర్పు దేశాల నుంచి పడమర వైపునకు కొత్త సంవత్సరం 2026 నెమ్మదిగా విస్తరిస్తోంది. సుమారు 5 నిమిషాల పాటు సాగిన ఈ కనువిందులో 3,500 రకాల



బాణసంచాను స్కై టవర్ అంతస్తుల నుంచి కాల్చారు. అయితే, అక్కడి వాతావరణం వేడుకలకు కాస్త ఆటంకం కలిగించింది. భారీ వర్షం, ఉరుముల సూచన ఉండటంతో న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లోని పలు చిన్న కమ్యూనిటీ ఈవెంట్లను రద్దు చేశారు. అయినా ప్రధాన వేడుకలు మాత్రం వర్షంలోనే కొనసాగాయి. ఆక్లాండ్ కంటే ముందే, పసిఫిక్ మహాసముద్రంలోని మారుమూల దేశమైన 'కిరిబాటి'లోని ఓ అటోల్ (కిరితిమతి దీవి) ప్రపంచంలోనే తొలిసారిగా 2026లోకి అడుగుపెట్టింది. అక్కడి అనుభవాన్ని ఓ పర్యాటకుడు వివరిస్తూ.. "శాటిలైట్లు లేవు, మనుషుల జాడ లేదు, చిమ్మచీకటి, లెక్కలేనన్ని పీతలు మాత్రమే ఉన్నాయి" అంటూ ప్రకృతి ఒడిలో న్యూ ఇయర్ జరుపుకున్నట్లు తెలిపారు. ఇక 600 మంది జనాభా మాత్రమే ఉండే న్యూజిలాండ్ చాతం ఐలాండ్‌లోనూ కొత్త ఏడాది సంబరాలు జరిగాయి. తెల్లవార్లూ తమ బృందం వేడుకలు చేసుకుంటుందని అక్కడి ఓ హోటల్ యజమాని పేర్కొన్నారు. ప్రపంచంలోని తూర్పు దేశాల నుంచి పడమర వైపునకు కొత్త సంవత్సరం 2026 నెమ్మదిగా విస్తరిస్తోంది.

## రిటైర్మెంట్ ముందు గొప్ప మనసు..






కర్ణాటకలోని ఓ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్, విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఓ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన సొంత డబ్బుతో 24 మంది విద్యార్థులను విమానంలో బెంగళూరుకు తీసుకెళ్లి, వారిలో కొత్త ఆశలు నింపారు. ఈ ఆదర్శవంతమైన సంఘటన కొప్పల్ జిల్లాలోని బహద్దూరిబండి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరప్ప అందగి, తన పొదుపు నుంచి సుమారు రూ.5 లక్షలు వెచ్చించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయం, రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవించే కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థులకు బయటి ప్రపంచాన్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయనున్న బీరప్ప, పాఠశాలలోని 5 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఒక ప్రత్యేక మెరిట్ టెస్ట్ నిర్వహించి, ప్రతిభ ఆధారంగా ప్రతి తరగతి నుంచి ఆరుగురిని ఎంపిక చేశారు. మొత్తం 24 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిపి 40 మంది బృందం తోరనగల్లులోని జిందాల్ విమానాశ్రయం నుంచి స్టార్ ఎయిర్ విమానంలో బెంగళూరుకు బయలుదేరింది. విద్యార్థులతో పాటు బృందంలోని చాలామందికి ఇదే తొలి విమాన ప్రయాణం కావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తల్లిదండ్రులు, గ్రామస్థులు విమానాశ్రయానికి వచ్చి భావోద్వేగాల మధ్య వారికి వీడ్కోలు పలికారు. రెండు రోజుల ఈ పర్యటనలో విద్యార్థులు బెంగళూరులోని పలు విద్యాసంస్థలను, పర్యాటక ప్రదేశాలను సందర్శించారు. పాఠ్యపుస్తకాలకు మించిన జ్ఞానాన్ని అందించడం, పట్టణ జీవితం, సాంకేతికతపై వారికి అవగాహన కల్పించడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం. ఈ యాత్రను జెండా ఊపి ప్రారంభించిన స్థానిక ఎంపీ రాజశేఖర్ హిత్నాల్, ప్రధానోపాధ్యాయుడు బీరప్ప కృషిని ప్రశంసించారు. ఒక వ్యక్తి నిబద్ధత ఎందరి జీవితాలను మార్చగలదో చెప్పడానికి ఇదొక గొప్ప ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ సంఘటనపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది.

## సీబీఎస్సీ పరీక్షల్లో మార్పులు...



**న్యూఢిల్లీ :** సీబీఎస్ఈ బోర్డు నిర్వహించనున్న 10వ, 12వ తరగతుల పరీక్షల టైం టేబుల్ 2026లో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు సీబీఎస్సీ బోర్డు ప్రకటించింది. మార్చి 3, 2026న జరగాల్సిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. సీబీఎస్సీ పదో తరగతి, 12వ తరగతుల విద్యార్థులకు మార్చి 3న జరగాల్సిన పరీక్షలను రీషెడ్యూల్ చేసినట్లు సీబీఎస్ఈ తన ప్రకటనలో వెల్లడించింది. పరిపాలనాపరమైన కారణాల వల్లనే ఈ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు చేసినట్లు వివరించింది. దీంతో మార్చి 3వ తేదీన పదో తరగతి విద్యార్థులకు జరగాల్సిన పరీక్షను మార్చి 11వ తేదీకి మార్పు చేసింది. అలాగే 12వ తరగతి విద్యార్థులకు మార్చి 3న జరగాల్సిన పరీక్షను ఏప్రిల్ 10వ తేదీకి మార్పు చేసినట్లు ప్రకటనలో తెలిపింది. ఈ మార్పు మినహా మిగతా పరీక్షల తేదీల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేసింది. ఇతర పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని తెలిపింది. కాగా సీబీఎస్సీ బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 17, 2026 నుంచి ప్రారంభమవుతాయి. పరీక్షలు ఆయా తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరగనున్నాయి. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 3న పదో తరగతి విద్యార్థులకు టిబెటన్, జర్మన్, నేషనల్ క్యాడెట్ కార్ప్స్, జపనీస్, స్పానిష్, మిజో, కశ్మీరీ, ఎలిమెంట్స్ ఆఫ్ బుక్ కీపింగ్ అండ్ అకౌంటెన్సీ వంటి పరీక్షలు జరగాల్సి ఉంది. ఇక 12వ తరగతి విద్యార్థులకు ఇదే తేదీన లీగల్ స్టడీస్ పరీక్ష జరగాల్సి ఉంది. తాజాగా మార్చి 3వ తేదీన జరిగే అన్ని పరీక్షలను వాయిదా వేయడంతో ఆయా పరీక్షలు మార్చి 11, ఏప్రిల్ 10 తేదీల్లో జరగనున్నాయి. ఈ మేరకు పాఠశాలలు తమ విద్యార్థులకు వీలైనంత త్వరగా సమాచారాన్ని తెలియజేయాలని బోర్డు సూచించింది.

## రాజస్థాన్‌లో కారులో
## 150 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం

**పేలుడు పదార్థాలను యూరియా సంచులలో దాచిన నిందితులు**

**వాహనంలో దాదాపు 200 పేలుడు కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల సేఫ్టీ ఫ్యూజ్ వైర్ గుర్తింపు**

**బుండి నుంచి టోంక్‌కు తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు**



రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో 150 కిలోల అక్రమ అమ్మోనియం నైట్రేట్‌తో కూడిన పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యూరియా ఎరువుల సంచులలో దాచి ఉంచిన ఈ పేలుడు పదార్థాలతో పాటు, దాదాపు 200 పేలుడు కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల సేఫ్టీ ఫ్యూజ్ వైర్ (సుమారు 1,100 మీటర్లు)ను కూడా గుర్తించారు. బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాన్ని అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు పేలుడు పదార్థాలను బుండి నుంచి టోంక్‌కు తరలిస్తుండగా పట్టుబడ్డారు. టోంక్ జిల్లా పోలీసులకు నిఘా వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు, బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా యూరియా సంచుల్లో అమ్మోనియం నైట్రేట్ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో సురేంద్ర మోచి, సురేంద్ర పట్వా అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి సేకరించారు, వాటిని ఎందుకు ఉపయోగించాలనుకున్నారు అనే విషయాలపై పోలీసులు వారిని విచారిస్తున్నారు.

ధర్మఘంట

# త్వరలో 14 వేల పోలీస్ కానిస్టేబుళ్ల భర్తీ

**హైదరాబాద్ :** నిరుద్యోగులకు భారీ శుభవార్త. కొత్త సంవత్సరం 2026లో పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుంది. సరికొత్తగా జాబ్ క్యాలెండర్ రీ షెడ్యూల్ చేసి శాఖల వారీగా ఖాళీలతో నివేదికలను రూపొందిస్తోంది. తాజాగా రిటైర్మెంట్లు పెరగడంతో ఏర్పడిన ఖాళీలను పదోన్నతులతో పాటు, నేరుగా నోటిఫికేషన్లతో నియమించుకోవాలన్న యాక్షన్ ప్లాన్ కు తుది మెరుగులు దిద్దుతోంది.ప్రైవేట్ రంగంలో భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు చర్యలు చేపడుతున్న ప్రభుత్వం.. ప్రభుత్వ రంగంలోనూ ఆయా శాఖల్లోని ఖాళీలను భర్తీకి పెద్ద సంఖ్యలో ఉద్యోగాల నియామకాలను చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం జనవరి, ఫిబ్రవరి నెలలో నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆర్టీసీలో 198 సూపర్ వైజర్ పోస్టులు, పోలీస్ నియామకాలకు సంబంధించిన ప్రకటనలు, యూనివర్శిటీల నియామకాల్లో జాప్యం, పలు శాఖల్లో కారుణ్య నియామకాలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.పోలీస్ శాఖలో త్వరలో భారీ సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 14వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నామని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సుమారు 14వేల స్టయిపెండరీ క్యాడెట్ కానిస్టేబుళ్లతోపాటు ఇతర యూనిఫామ్ సర్వీసుల కానిస్టేబుళ్ల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉన్నాయని డీజీపీ తెలిపారు. నూతన సంవత్సరంలో దీనికి సంబంధించిన ప్రకటన వెలవడుతుందని ఆయన చెప్పారు.

తెలంగాణ పోలీసు శాఖలో దాదాపు 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం నేరాలు తగ్గినప్పటికీ.. మహిళలపై అకృత్యాలు పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసుల కృషి ప్రశంసనీయమని కొనియాడారు.తెలంగాణ పోలీసు శాఖలో ఖాళీల భర్తీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తీపి కబురు. రాష్ట్రంలో దాదాపు 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. చాలా కాలంగా నోటిఫికేషన్ కోసం నిరీక్షిస్తున్న వేలాది మంది అభ్యర్థుల్లో ఈ ప్రకటన కొత్త ఆశలు చిగురింపజేసింది. మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో.. 'తెలంగాణ నేర వార్షిక నివేదిక-2025'ను విడుదల చేసిన సందర్భంగా




ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. డీజీపీ ప్రకటనతో త్వరలోనే నోటిఫికేషన్ వస్తుందని నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయన్న విమర్శలను డీజీపీ కొట్టిపారేశారు. గణాంకాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య 2.33 శాతం మేర తగ్గుముఖం పట్టిందన్నారు. 2023 నవంబర్ నాటికి రాష్ట్రంలో 2,34,158 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది నవంబర్ నాటికి ఆ సంఖ్య 2,28,695కు తగ్గిందని చెప్పారు. ముఖ్యంగా అల్లర్ల సంఖ్య 42 శాతం తగ్గడం పోలీసుల పనితీరుకు నిదర్శనమని డీజీపీ పేర్కొన్నారు. శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయని, ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.'రాష్ట్రంలో మొత్తం నేరాలు తగ్గినప్పటికీ.. మహిళలపై జరుగుతున్న అకృత్యాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మహిళల ప్రతిష్ఠకు భంగం కలిగించే కేసులు గత ఏడాదితో పోల్చితే 9.02 శాతం పెరిగాయి. 2021లో 4,476 గా ఉన్న ఇటువంటి కేసులు, 2025 నాటికి 6,476కు చేరుకోవడం గమనార్హం. మహిళలపై మొత్తం నేరాల సంఖ్య కూడా 3.16 శాతం పెరిగి 20,551కి చేరింది. అయితే, అత్యాచారాలు, వరకట్న వేధింపులు, కిడ్నాప్‌లు, ఆత్మహత్య ప్రేరణ వంటి కేసులు తగ్గడం కొంత ఊరటనిచ్చే అంశం. మోసపూరితంగా శారీరక సంబంధం పెట్టుకునే ఉదంతాలపై కొత్తగా అమల్లోకి వచ్చిన బీఎన్ఎస్ సెక్షన్ 69 కింద ఈ ఏడాది 69 కేసులు నమోదు చేశాం.దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు 41 శాతం పెరుగుతుంటే.. తెలంగాణలో మాత్రం పోలీసుల ముమ్మర కసరత్తు వల్ల 3 శాతం తగ్గాయి. సైబర్ నేరాల వల్ల కలిగే ఆర్థిక నష్టాలు దేశస్థాయిలో 6 శాతం తగ్గగా, తెలంగాణలో ఏకంగా 21 శాతం తగ్గుదల నమోదైంది. తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) కృషి ఫలితంగా ఈ ఏడాది 24,498 మంది బాధితులకు రూ.159.65 కోట్లను తిరిగి ఇప్పించగలిగాం. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన 'ఈగల్' బృందం ఈ ఏడాది విశేష ఫలితాలను సాధించింది. సుమారు రూ.172.93 కోట్ల విలువైన డ్రగ్స్‌ను జప్తు చేశారు. ఎన్‌డీపీఎస్ కేసుల నమోదులో 30.36 శాతం పెరుగుదల కనిపించింది, అంటే నిఘా పెరగడం వల్ల నేరస్థులు ఎక్కువగా పట్టుబడుతున్నారు. ఇక మావోయిస్టుల విషయానికి వస్తే, తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే ఏడాది 509 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు.' అని డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు.

# గజగజ వణికిస్తున్న చలి

**ఆదిలాబాద్ :** తెలంగాణను గడ్డకట్టే చలి వణికిస్తోంది. మూడు వారాలుగా కొనసాగుతున్న తీవ్ర చలితో జనజీవనం స్తంభించింది. ఆదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. హైదరాబాద్‌లోనూ చలి తీవ్రత పెరిగింది. మేఘాలు లేకపోవడం, హిమాలయాల నుంచి చల్లని గాలులు రావడమే దీనికి కారణాలని నిపుణులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి.తెలంగాణ రాష్ట్రాన్ని గడ్డకట్టే చలి వణికిస్తోంది. గత మూడు వారాలుగా తీవ్రమైన చలిగాలులు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. వరుసగా 24వ రోజు కూడా చలి తీవ్రత ఏమాత్రం తగ్గకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గజగజలాడుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోయి సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా తిర్యాణిలో అత్యల్పంగా 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ ఆయా ప్రాంతాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.భాగ్యనగరంలో కూడా చలి తీవ్రత ఊహించని స్థాయిలో పెరిగింది. సాధారణంగా కాస్త వెచ్చగా ఉండే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడం గమనార్హం. శేరిలింగంపల్లిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో 8.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. నగరంలోని ఇతర ప్రాంతాలైన రాజేంద్రనగర్ 10 డిగ్రీల సెల్సియస్, మౌలాలి 10.2 డిగ్రీల సెల్సియస్, గచ్చిబౌలి 10.9 డిగ్రీల సెల్సియస్ వంటి చోట్ల కూడా చలి గాలులు తీవ్రంగా ఉన్నాయి. తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కురుస్తుండటంతో ఆఫీసులకు వెళ్లేవారు, పాఠశాల విద్యార్థులు, వీధి వ్యాపారులు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాతావరణ నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ ఏడాది డిసెంబర్ నెలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. దీనికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి. మేఘాలు లేకపోవడం వల్ల భూమి పగటిపూట గ్రహించిన వేడి రాత్రివేళ త్వరగా అంతరిక్షంలోకి వెళ్లిపోతోంది. హిమాలయాల నుంచి వీస్తున్న పొడి, శీతల గాలులు నేరుగా తెలంగాణ మీదుగా ప్రవహిస్తున్నాయి. రాత్రి సమయాల్లో భూమి ఉపరితలం వేగంగా చల్లబడటం వల్ల కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.కొమురం భీమ్ ఆసిఫా బాద్ జిల్లా రాష్ట్రంలోనే అత్యంత శీతల ప్రాంతంగా నిలిచింది. ఇక్కడ 5.6 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చలి నుంచి తట్టుకోవడానికి ఉదయం, రాత్రి సమయాల్లో చలిమంటలనే ఆశ్రయిస్తున్నారు. రాబోయే రెండు మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉన్నందున.. వృద్ధులు, చిన్నపిల్లలు ఉదయం పూట బయటకు రాకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వేడి ఆహారం, గోరువెచ్చని నీటిని తీసుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

# కొత్తగా అత్యాధునిక బస్ స్టాండ్

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా వరంగల్ నిలుస్తోంది. గడిచిన ఏడాది కాలంలో ఇక్కడ ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మొదలయ్యాయి. అయితే.. ప్రతిష్టాత్మకమైన వరంగల్ ప్రధాన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ మాత్రం అడుగు ముందుకు పడటం లేదు. దాదాపు 74.50 కోట్ల రూపాయల వ్యయంతో స్మార్ట్ సిటీ పథకం కింద ఈ మోడల్ బస్టాండ్ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. కానీ.. రెండేళ్ల గడుస్తున్నా పనులు ప్రాథమిక దశలోనే ఆగిపోవడం విమర్శలకు దారితీస్తోంది.వరంగల్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అసంపూర్తి బస్టాండ్ ప్రాంగణం ప్రస్తుతం అధ్వాన్నంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు నిర్మాణం కోసం తీసిన గుంతల్లో నీరు నిలిచి, ఆ ప్రాంతమంతా ఒక చెరువులా కనిపిస్తోంది. ఈ దుస్థితిపై వరంగల్ బీజేపీ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. బస్టాండ్ ప్రాంగణంలో నిలిచిన నీటిలో పడవలు, తెప్పలపై ప్రయాణిస్తూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన కమిషన్ల వివాదాల వల్లే ఈ పనులు ఆగిపోయాయని వారు ఆరోపిస్తున్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులు సాగాల్సి ఉంది. భవిష్యత్తులో 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ బస్టాండ్ డిజైన్ రూపొందించారు. ఇప్పటికే సాంకేతిక, పరిపాలనా అనుమతులన్నీ లభించినప్పటికీ.. నిధుల కొరత పనులకు ఆటంకంగా మారింది. కాళోజీ కళాక్షేత్రం కోసం ప్రభుత్వం ఇవ్వాల్సిన 70 కోట్ల రూపాయల పెండింగ్‌లో ఉండటం.. గతంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 'కుడా' ఇచ్చిన 45 కోట్ల రూపాయల అప్పు తిరిగి రాకపోవడంతో ఈ పరిస్థితి



ఏర్పడింది.రైల్వే స్టేషన్ నుంచి దిగిన ప్రయాణికులు వెంటనే బస్సు ఎక్కడానికి వీలుగా ఉండే ఈ బస్టాండ్ నిర్మాణం ఆగిపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధుల సర్దుబాటు లేకపోవడం వల్ల పనులు నిలిచిపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో... కొత్త సంవత్సరం ప్రారంభంలోనైనా నిధుల విడుదల జరిగి పనులు పునఃప్రారంభం అవుతాయని అధికారులు ఆశిస్తున్నారు. ఒకవేళ పనులు వేగవంతం అయితే.. 2026 నాటికి ఓరుగల్లు నగరం ఆధునిక హంగులతో కూడిన బస్టాండ్‌ను సొంతం చేసుకొంది.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త...

### ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు విడుదల

-మొదటిపేజీ తరువాయి

సంఘాలతో కుదిరిన ఒప్పందం ప్రకారం, ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖాధికారులను ఈ నెల నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. గత కొన్నేళ్లుగా ఉద్యోగుల గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, అడ్వాన్సులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంతో సుమారు రూ.10 వేల కోట్లకు చేరాయి. ఈ సమస్యపై ఉద్యోగ సంఘాలు జూన్ నెలలో ఆందోళన చేపట్టాయి. ప్రతి నెల రూ.700 కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడతగా జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, ఆగస్టు నుంచి ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తోంది.

## నిధుల వరద తర్వాతే ఎన్నికలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కనుంది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం పూరించేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థుల వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభం కాకముందే.. అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నట్లు తెలిసింది. ఇందుకోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు పంపింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది జనవరితో గడువు ముగియడంతో ప్రస్తుతం ఇవి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. మరోవైపు.. హైదరాబాద్ , ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనుంది. ఈ నేపథ్యంలో గడువు ముగిసిన, ముగియనున్న అన్ని సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే.. హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్.. తాజాగా ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి మొత్తం 8 కార్పొరేషన్లు, 125 మున్సిపాలిటీల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాయి. గడువు ఏప్రిల్ వరకు ఉన్న ఖమ్మం, వరంగల్ వంటి కొన్ని చోట్ల మాత్రం ప్రస్తుతానికి మినహాయింపు ఉండవచ్చు.ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. జనవరి రెండో వారం నాటికి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసేలా కార్యాచరణ రూపొందించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడంతో పాటు, రాబోయే సాధారణ ఎన్నికలకు ముందే పట్టణ ఓటర్ల మొగ్గు ఎటువైపు ఉందో తెలుసుకోవడానికి ఈ ఎన్నికలను అధికార పార్టీ ఒక 'సెమీఫైనల్‌'గా భావిస్తోంది.మరోవైపు.. ఎన్నికలకు ముందే ఓటర్లను ఆకట్టుకునేలా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధుల వర్షం కురిపిస్తోంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అక్టోబరులోనే రూ. 2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన అన్ని పట్టణ సంస్థల్లో సుమారు 2,432 కోట్ల అభివృద్ధి పనులు ఈ నిధులతో జరగనున్నాయి. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయించి జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఇలా ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు ఎన్నికల ఏర్పాట్లతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పోరుకు సర్వం సిద్ధం చేస్తోంది.

## కేడర్‌లో జోష్ నింపిన కేసీఆర్

-మొదటిపేజీ తరువాయి

ఆయన సంధించిన విమర్శనాస్త్రాలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఎదుర్కొంటున్న వైఫల్యాలను ఎండగట్టిన ఆయన, ముఖ్యంగా ప్రజల ప్రాణాధారమైన కృష్ణా జలాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ఈ వ్యవహారంలో రెండు ప్రభుత్వాలు 'దొంగాట' ఆడుతున్నాయని, తెలంగాణ హక్కులను తాకట్టు పెడుతున్నాయని ఆయన మండిపడ్డారు.పాలనాపరమైన వైఫల్యాలపై కేసీఆర్ చేసిన విమర్శలు గంభీరంగా ఉండటమే కాకుండా, తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన అంశాల చుట్టూ కేంద్రీకృతమయ్యాయి. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పేరును ఎక్కడా ఉచ్చరించకుండానే, కేసీఆర్ తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వైఖరి వల్ల రైతులకు, సాధారణ ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను ఆయన సోదాహరణంగా వివరించారు. ముఖ్యంగా కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.తన పదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధిని, ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ ఆయన చేసిన విమర్శలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. గతంలో లేనంత దూకుడుగా, పదునైన మాటలతో కేసీఆర్ రంగంలోకి దిగడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. కేసీఆర్ పునరాగమనం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు దారితీస్తుందన్న సంకేతాలను ఈ సమావేశం బలంగా ఇచ్చింది.

**జనవరి 2 నుంచి అసెంబ్లీకి...**

14 ఏళ్ల పోరాటం. పదేళ్ల అధికారం. రెండేళ్ల ప్రతిపక్ష పాత్ర. ఒకే ఒక్కడు. ఆయనే కేసీఆర్. నాడు ఉద్యమ నాయకుడిగా అయినా..తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. ఇప్పుడు ప్రతిపక్ష నేతగా..ఆయన ఫాంహౌస్‌లో ఉన్నా వార్తే. తెలంగాణ భవన్‌కు వచ్చినా హాట్ టాపికే. అసెంబ్లీకి అటెండ్ అయితే అందరిలో క్యూరియాసిటీ. అలాంటి సీనే మళ్లీ రిపీట్ అయింది. ఆఫ్టర్ ఏ లాంగ్ టైమ్ కేసీఆర్ మీడియా ముందుకు వచ్చారు.కృష్ణా జలాలు, పాలమూరు ఎత్తిపోతలపై కాంగ్రెస్ సర్కార్ తీరును తూర్పార బట్టారు. ఇక పోరు బాటే అంటూ హెచ్చరించారు. ఆ తర్వాత వారం రోజుల్లోనే అసెంబ్లీ స్టార్ట్ అయింది. మొదటి రోజు సమావేశాలకు సార్ అటెండ్ అయ్యారు. ప్రధాన ప్రతిపక్ష నేత అయిన కేసీఆర్ దగ్గరికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పలకరించారు. ఆ తర్వాత సభలో 5 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు మాజీ సీఎం. దీంతో కేసీఆర్ సభకు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇంతకు జనవరి 2 నుంచి జరిగే అసెంబ్లీ సెషన్‌కు కేసీఆర్ వస్తారా రారా అన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో నందినగర్‌లోని తన నివాసంలో ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహిస్తూ..శాసనసభా వేదికగా సర్కార్‌ను ఇరకాటంలో పెట్టే ప్లాన్ చేస్తున్నారట గులాబీ దళపతి.అటు సర్కార్ కూడా జనవరి రెండు నుంచి జరిగే అసెంబ్లీ సెషన్‌లో కృష్ణా గోదావరి జలాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చర్చకు సిద్ధమవుతోంది. అసెంబ్లీ ఎజెండాను కూడా ఫిక్స్ చేసింది. జనవరి 2న కృష్ణా, 3న గోదావరి బేసిన్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు తమకు కూడా అవకాశం ఇవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ కోరుతోంది. కీలక అంశాలపై అసెంబ్లీలో చర్చ జరగనున్న నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ సభకు వస్తారా రారా అన్నది ఆసక్తికరంగా మారింది.అయితే జనవరి రెండు నుంచి జరిగే అసెంబ్లీ సెషన్‌కు అటెండ్ కావాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. కృష్ణా-గోదావరి జలాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై చర్చలో పాల్గొని నిజానిజాలు చెప్పాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు టాక్. అసెంబ్లీకి హాజరుపై ముఖ్యనేతల సమావేశంలో గులాబీ బాస్ ఇండైరెక్ట్ హింట్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఏ అంశంపై అయినా చర్చకు మనం రెడీగా ఉన్నామ్. ప్రిపేర్ అయి రావాల్సింది అధికార పక్షం. మనది డైరెక్ట్ అటాక్. నీటి లెక్కలన్నీ నాలుక మీదే ఉన్నాయని కేసీఆర్ అన్నట్లుగా తెలుస్తోంది. దీంతో సార్ సభకు వస్తారన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది.కృష్ణా జలాలు, పాలమూరు ఎత్తిపోతలపై మీడియా సమావేశంలో కేసీఆర్ చేసిన కామెంట్లకు..సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అన్ని అంశాలపై అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం రెడీగా ఉందని..దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని ఛాలెంజ్ చేశారు. దీంతో తాను సభకు హాజరు కాకపోతే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే స్వయంగా తాను సభకు హాజరై..కృష్ణాజలాలు, పాలమూరు ఎత్తిపోతల చర్చలో పాల్గొని కాంగ్రెస్ సర్కార్ తీరును ఎండగట్టాలని డిసైడ్ అయ్యారట గులాబీ బాస్.ఇరిగేషన్ విషయంలో సీఎంతో సహా మంత్రులెవరికీ సరైన అవగాహన లేదనేది కేసీఆర్ అంచనా అంటున్నారు. అందుకే వాళ్లు మాట్లాడాలంటే ప్రిపేర్ అయి రావాలని..మనది డైరెక్ట్ అటాకే అని కారు పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారట. మొత్తం అసెంబ్లీ సెషన్‌కు కాకపోయినా..నదీ జలాలు, పాలమూరు ఎత్తిపోతలపై చర్చకు మాత్రం తాను తప్పకుండా అటెండ్ కావాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే.. విమర్శలు, ప్రతి విమర్శలు..వాగ్వాదాలు..సభ ఎంత ఇంట్రెస్టింగ్‌గా కొనసాగుతుందో చూడాలి.



# ఓ చిన్న పిప్పలి ముక్క చాలు కడుపంతా క్లియర్

శీతాకాలం పీక్ స్టేజీకి చేరుకుంది. రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలికాలంలో ఎన్నో వ్యాధులు చుట్టుముడతాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతులో కఫం, ఛాతీలో కఫం, మలబద్ధకం సమస్యలు తీవ్రంగా ఉంటాయి. వీటిని వదిలించుకోవడం చాలా కష్టం. వీటిని తగ్గించడానికి చాలా మంది అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు మెడిసిన్ వాడితే.. మరికొందరు నాటు వైద్యాన్ని నమ్ముకుంటారు. అయితే, వీటికి చక్కటి పరిష్కారం ఒకటి ఉంది. అదే పిప్పలి. ఒకప్పుడు పిప్పలికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. పిప్పలికి ఆయుర్వేదంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీనిని పొడుగ్గా ఉన్న నల్ల మిరియాలతో పోలుస్తారు. ఆయుర్వేదంలో పిప్పలిని ఔషధ గుణాల నిధిగా పరిగణిస్తారు. ఇది రుచి, ప్రభావంలో చాలా శక్తివంతమైన మసాలాగా పరిగణిస్తారు. పురాతన వైద్య గ్రంథాలు పిప్పలిని జీర్ణక్రియ, శ్వాసక్రియ, రోగనిరోధక వ్యవస్థ బలపేతం చేసే శక్తిగా అభివర్ణిస్తారు. శీతాకాలంలో పిప్పలిని తీసుకోవడం ఎంతో ప్రయోజకరంగా ఉంటుంది. ఈ విషయాన్ని ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ మనీషా మిశ్రా ఎమ్‌డి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. డాక్టర్ మనీషా పిప్పలి ఆయుర్వేద ప్రయోజనాలు, ఎలా తీసుకోవాలో చెప్పారు. ఆ పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం. ఈ రోజుల్లో చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. ఇక చలికాలంలో మలబద్ధక సమస్య తీవ్రంగా ఉంటుంది. మలవిసర్జన సాఫీగా జరగదు. కడుపులో గందరగోళంగా ఉంటుంది. అయితే పిప్పలిలో ఉండే లక్షణాలు మలబద్ధకాన్ని తగ్గించడంలో సాయపడతాయని డాక్టర్ అంటున్నారు. వాస్తవానికి, ఈ మూలిక జీర్ణ కారకంగా పనిచేస్తుంది. ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడానికి సాయపడుతుంది. ఇది పేగు కదలికల్ని సులభతరం చేస్తుంది. దీంతో మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. మలవిసర్జన సాఫీగా జరిగేలా ప్రోత్సహిస్తుంది. పిప్పలి మలబద్ధకంతో పాటు గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపర్చడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది. మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. పిప్పలి యొక్క అతిపెద్ద ప్రత్యేకత ఏంటంటే.. ఇది గ్యాస్ట్రిక్ అగ్నిని పెంచుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగుపడి.. ఆకలి పెరుగుతుంది. భోజనానికి ముందు నెయ్యితో చిటికెడు పిప్పలి పొడిని తీసుకోవడం వల్ల అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యల నుంచి రిలీఫ్ లభిస్తుంది. చలికాలంలో వచ్చిందంటే చాలు చాలా మంది జలుబు, దగ్గు, గొంతులో కఫం వంటి సమస్యలతో బాధపడతారు. ఈ సమస్యలకు పిప్పలి చక్కటి పరిష్కారం. పిప్పలికి వేడినిచ్చే ప్రభావం ఉంటుంది. దీంతో ఇది కఫాన్ని కరిగించడంలో సాయపడుతుంది. దీర్ఘకాలిక దగ్గు, శ్లేష్మం పేరుకుపోవడం. తరచుగా జలుబు వంటి సమస్యలకు చికిత్స అందించడంలో పిప్పలి ప్రభావవంతంగా ఉంటుంది. ఆయుర్వేదంలో ఇది శ్వాసకోసం వ్యవస్థను బలోపేతం చేసే మూలికగా పరిగణిస్తారు. మారుతున్న సీజన్లకు దగ్గుతో బాధపడేవారికి ఇది ప్రత్యేకంగా సాయపడతుందని డాక్టర్ అంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పిప్పలిలో యాంటీ బాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని బలపేతం చేస్తాయి. బరువు తగ్గడం: పిప్పలి శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది కేలరీల బర్నింగ్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడంలో సాయపడుతుంది. కీళ్లు, కండరాల నొప్పి నుంచి రిలీఫ్: పిప్పలిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. దీని శోథ నిరోధక లక్షణాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. దీంతో, కీళ్ళ నొప్పి నుంచి రిలీఫ్ లభిస్తుంది. కాలేయ పనితీరును పెంచుతుంది: పిప్పలి కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది. టాక్సిన్లు తొలగించడంలో సాయపడుతుంది. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. పిప్పలిని చూర్ణం చేసి తీసుకోవచ్చు. పిప్పలిని పొడి రూపంలో తీసుకోవచ్చు. పిప్పలి పొడి మార్కెట్లలో లభిస్తుంది. ఒక అర చెంచా పిప్పలి పొడిని పాలు లేదా గోరువెచ్చని నీటిలో తీసుకోవచ్చు. పిప్పలి పొడిని లేదా పిప్పలిని తేనెతో కలిపి తీసుకోవచ్చు. బెల్లంతో కూడా కలిపి తీసుకోవచ్చని డాక్టర్ అంటున్నారు. భోజనానికి ముందు నెయ్యితో చిటికెడు పిప్పలి పొడిని తీసుకోవడం వల్ల అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యల నుంచి రిలీఫ్ లభిస్తుంది. అయితే, ఒక విషయం గుర్తించుకోవాలి. అధికంగా తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ రావచ్చు. తక్కువ మోతాదులో తీసుకుంటే మంచిది. ఏదైనా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు వైద్యుణ్ని సంప్రదించి తీసుకోవడం మేలు.

# ఒత్తిడిని చిత్తు చేసే సూపర్ మంత్రం



మానసిక, శారీరక ఆరోగ్యానికి ధ్యానం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందని సైకాలజిస్టులు చెబుతున్నారు. ఒక నిర్దిష్ట సమయం, నిర్దిష్ట ప్రశాంత ప్రదేశంలో చేస్తే ఇంకా మంచిది. ప్రాణాయామం సంబంధిత గురువుల నుంచి సూచనలు తీసుకుని చేస్తే మంచి ఫలితాలుంటాయి. ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. అనేక ఆరోగ్య, మానసిక సమస్యలకు మన పూర్వీకులైన రుషులు అద్భుతమైన పరిష్కారాలను అందించారు. అందులో ఒకటి ధ్యానం. ధ్యానంలో అనేక రకాలున్నాయి. ఇవన్నీ శరీర, మానసికంగా అనేక ప్రయోజనాలు కలిగిస్తాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం అద్భుతమైన మార్గమని చెప్పవచ్చు. ఈ ధ్యాన ప్రక్రియలో మీరు ప్రస్తుత క్షణంలో లేదా ప్రస్తుత రోజు ఏమీ ఆలోచిస్తున్నారో, అనుభూతి చెందుతున్నారో, అనుభవిస్తున్నారో దాని గురించి ధ్యానం చేస్తాం. ఇది మీ ఆలోచనలపై నియంత్రణను ఇవ్వడంతోపాటు శ్వాస, శరీరాన్ని ఉన్నత స్థితికి తీసుకొస్తుంది. ఇక, అతీంద్రీయ ధ్యానంలో మనస్సు ఒక శబ్ధం లేదా మంత్రంపై దృష్టి పెట్టడం ద్వారా లోతైన విశ్రాంతి స్థితిలోకి ప్రవేశిస్తుంది. ఓం లేదా ఇతర మంత్రోచ్చారణలతో ఇలా చేయవచ్చు. దీంతో మానసిక ప్రశాంతతతోపాటు అనేక ప్రయోజనాలున్నాయి. ఈ ధ్యాన్ని మహర్షి మహేశ్ యోగి బోధించారు. ఈ ధ్యానం ద్వారా మనం ప్రపంచంలోని ప్రతీ దానిని ప్రేమించడం ప్రారంభిస్తాం. ఇది మీ కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల నుంచి విస్తరిస్తుంది. దీంతో ఆ ప్రపంచం మిమ్మల్ని కూడా ప్రేమించడం ప్రారంభిస్తుంది. తల నుంచి కాలి వరకు శరీర భాగాలను సునిశితంగా పరిశీలించడం కూడా ఒక రకమైన ధ్యానమే. ఇవి కూడా మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ప్రతిరోజూ ధ్యానం చేయడం వల్ల ఆందోళన, నిరాశ తగ్గుతుందని సైకాలజిస్టులు చెబుతున్నారు.

ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. ధ్యానం సంతోషకరమైన జీవితాన్ని గడిపేందుకు మీకు సహాయపడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. ధ్యానం ద్వారా శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందని అంటున్నారు. ధ్యానం మెదడు నిర్మాణంలో సానుకూల మార్పులకు కారణమవుతుందని పరిశోధకుడు జెఫ్ వారెన్ వెల్లడించారు. ధ్యానం స్వీయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ధ్యానం చేయడం వల్ల అధిక రక్తపోటును కూడా తగ్గించుకోవచ్చు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2013 నుంచి నిర్వహించిన వివిధ అధ్యయనాలు ఇదే విషయాన్ని తేల్చాయి. క్రమం తప్పకుండా ధ్యానం చేసేవారు వివిధ అనారోగ్య, మానసిక సమస్యల నుంచి బయటపడవచ్చని చెబుతున్నాయి.

# థైరాయిడ్ రోగులు ఈ పదార్థాలను పక్కన పెట్టండి



ప్రస్తుత కాలంలో థైరాయిడ్ సమస్య అనేది చాలామందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్య. తప్పుడు జీవనశైలి, విపరీతమైన ఒత్తిడి, పోషకాహార లోపం వల్ల ఈ గ్రంథి పనితీరు దెబ్బతింటోంది. థైరాయిడ్ హార్మోన్లు మన శరీర జీవక్రియలను నియంత్రిస్తాయి.. కాబట్టి మనం తినే ఆహారంలో చిన్న పొరపాటు జరిగినా అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నప్పుడు కేవలం మందులు వాడితే సరిపోదు.. ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. కొందరు ఆరోగ్యకరమని భావించి తినే కూరగాయలు కూడా థైరాయిడ్ ఉన్నవారికి హాని కలిగించవచ్చు. బరువు పెరగకుండా ఉండాలన్నా, హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా మీరు కొన్ని పదార్థాలకు దూరంగా ఉండటం తప్పనిసరి. మెడ భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి విడుదల చేసే ు3, ు4 హార్మోన్లు మన శరీర శక్తిని, బరువును నియంత్రిస్తాయి. ఈ గ్రంథి పనితీరులో తేడా వస్తే హైపోథైరాయిడిజం (తక్కువ హార్మోన్లు) లేదా హైపర్ థైరాయిడిజం (ఎక్కువ హార్మోన్లు) వంటి సమస్యలు వస్తాయి. ఈ రెండు పరిస్థితుల్లోనూ ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. రెడ్ మీట్: థైరాయిడ్ రోగులు రెడ్ మీట్‌కు దూరంగా ఉండటం మంచిది. దీనిలోని కొలెస్ట్రాల్, శాచురేటెడ్ ఫ్యాట్స్ వల్ల బరువు వేగంగా పెరుగుతారు. ఇప్పటికే థైరాయిడ్ వల్ల బరువు పెరిగే సమస్య ఉన్నవారికి ఇది మరింత ఇబ్బంది కలిగిస్తుంది. జంక్ ఫుడ్: నూనెలో వేయించిన పదార్థాలు, అతిగా కారం ఉన్న జంక్ ఫుడ్స్ హార్మోన్ల అసమతుల్యతను పెంచుతాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి కారణమవుతాయి. గ్లూటెన్ ఆహారాలు: గోధుమలు, మైదా, ఓట్స్‌లో ఉండే గ్లూటెన్ వల్ల థైరాయిడ్ రోగుల్లో రక్తపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. వీటి వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించడం శ్రేయస్కరం. కెఫిన్ – ఆల్కహాల్: అధికంగా టీ, కాఫీలు తాగడం లేదా మద్యం సేవించడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు మందగిస్తుంది. అంతేకాకుండా మీరు వాడే మందుల ప్రభావాన్ని కూడా ఇవి తగ్గిస్తాయి. కొన్ని కూరగాయలు – సోయా: క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి వంటి కూరగాయలు థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో ఆటంకం కలిగిస్తాయి. అలాగే సోయా ఉత్పత్తులు కూడా హార్మోన్ల ప్రక్రియపై ప్రభావం చూపుతాయి. డాక్టర్ సలహా లేకుండా వీటిని ఆహారంలో చేర్చుకోకపోవడం ఉత్తమం.

# గుండె ఆరోగ్యం కోసం..



ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి కారణంగా చాలామందిని అధిక రక్తపోటు (బిపి) సమస్య వేధిస్తోంది. రక్తపోటు నియంత్రణ తప్పితే అది కేవలం గుండెపైనే కాకుండా మెదడు, మూత్రపిండాల మీద కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యల నుంచి తప్పించుకోవాలంటే బిపిని ఎప్పుడూ అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం క్రమం తప్పకుండా రక్తపోటును పరీక్షించుకుంటూ వైద్యుల సలహాలను పాటించడం ఉత్తమం. మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యానికి పునాది, కాబట్టి బిపిని తగ్గించే ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చుకోవాలి. అరటిపండ్లు, పాలకూర వంటి పొటాషియం అధికంగా ఉండే పదార్థాలు శరీరంలోని సోడియం ప్రభావాన్ని తగ్గించి రక్తపోటును నియంత్రిస్తాయి. అలాగే సాల్మన్ ఫిష్‌లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడమే కాకుండా గుండె సంబంధిత వ్యాధులు దరిచేరకుండా రక్షణ కల్పిస్తాయి. కేవలం కూరగాయలు, పండ్లే కాకుండా గింజ ధాన్యాల ద్వారా కూడా రక్తపోటును అదుపు చేయవచ్చు. గుమ్మడి గింజలు, అవిసె గింజలు, పొద్దుతిరుగుడు గింజలలో మెగ్నీషియం, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి, ఇవి రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. వీటితో పాటు ఆహారంలో ఉప్పు వాడకాన్ని తగ్గించడం అత్యంత అవసరం. సోడియం తక్కువగా తీసుకుంటే సహజంగానే రక్తపోటు పెరగకుండా ఉంటుంది, తద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఆహార నియమాలతో పాటు రోజువారీ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం కూడా చాలా అవసరం. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక, యోగా లేదా ఏదైనా వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలి. వ్యాయామం వల్ల శరీర బరువు తగ్గడమే కాకుండా మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుంది, ఇది బిపిని అదుపులో ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. సరైన నిద్ర, తగినంత విశ్రాంతి తీసుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకుని ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు.

ధర్మఘంట

# హైదరాబాదులో జరిగే ఐద్వా బహిరంగ సభను జయప్రదం చేయాలి

## పాలడుగు ప్రభావతి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్లడి

**ధర్మఘంట, డిసెంబర్ 31, నల్లగొండ:**


అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరగనున్నాయని, ఇందులో భాగంగా జనవరి 25న నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా మహిళలు తరలిరావాలని ఐద్వా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. నేడు నల్గొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన ఐద్వా జిల్లా సమావేశం కొండా అనురాధ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల కాలంలో మహిళా సంఘం నిర్వహించిన ఉద్యమాలు, కార్యక్రమాలను ఈ జాతీయ మహాసభల సందర్భంగా సమీక్షించడంతో పాటు, రాబోయే కాలంలో చేపట్టాల్సిన కర్తవ్యాలను కూడా నిర్ణయించనున్నట్లు తెలిపారు. నేటికీ మహిళలపై ఎన్నో చట్టాలు ఉన్నప్పటికీ హింస మాత్రం తగ్గడం లేదని, మహిళలకు సరైన రక్షణ లేకుండా పోతున్న పరిస్థితి నెలకొని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "అర్ధరాత్రి మహిళలు స్వేచ్ఛగా నడవగలిగిన రోజే నిజమైన స్వాతంత్ర్యం" అని గాంధీజీ చెప్పిన మాటలు నేటి పరిస్థితుల్లో అమలుకావడం లేదని, పట్టపగలే మహిళలు భయపడే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాల అమలులో విఫలమవుతున్నాయని విమర్శించారు.



మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద మహిళలు విద్య, వైద్యం నుండి దూరమవుతున్న పరిస్థితి తీవ్ర ఆందోళనకరమన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు విపరీతంగా పెరుగుతుండగా, ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, వాటిని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అన్ని డిమాండ్ల సాధన కోసం జనవరి 25న హైదరాబాదులో జరిగే బహిరంగ సభలో మహిళలందరూ వేల సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిమ్మల పద్మ జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శులు సుల్తానా దామెర లక్ష్మి పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ





**ధర్మఘంట, డిసెంబర్ 31, సూర్యాపేట**

కోదాడలో దళితుడు మాదిగ కులానికి చెందిన కర్ల రాజేష్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ మృతి కి కారణమయిన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయం నందు కలిసి కర్ల రాజేష్ మృతికి కారణమయిన చిలుకూరు ఎస్సై పై చర్యలు చేపట్టాలని, రాజేష్ మృత దేహాన్ని రీ పోస్టుమార్టం చేయాలని చేయాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిలుకూరు ఎస్సై ని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. మృతికి కారకుడైన చిలుకూరు ఎస్సై గా పనిచేసిన సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, కారకులైన సిఐ, డిఎస్పీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోస్టుమార్టం చేసినవారు వీడియో తీసినవారు అగ్రకులానికి చెందిన వారేనని మండిపడ్డారు. జనవరి నెల 10వ తేదిన కోదాడ లో కర్ల రాజేష్ సంతాపసభ నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు, సామాజిక న్యాయం కోరే ప్రజా సంఘాలతో తమ పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. కర్ల రాజేష్ నవంబర్ 16న మృతి చెందాడని డిసెంబర్ 31 వరకు కూడా కుట్రలు చేసి కేసును కనుమరుగు చేసేలా జై భీమ్ సినిమా కథ మాదిరిగా కర్ల రాజేష్ లాకప్ డెత్ అనంతరం పోలీసుల వ్యవహార శైలి వుందని అన్నారు. నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులచే రీ పోస్టుమార్టం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బోడ సునీల్ మాదిగ, కనుకుంట్ల వెంకన్న మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లపట్ల కృష్ణ మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు దున్న శ్యామ్ బట్టు గోపి మాదిగ న్యాయవాదులు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు డప్పు మల్లయ్య మాదిగ, దాసరి వెంకన్న మాదిగ ములకలపల్లి మల్లేష్ మాదిగ, గ్యార కనకయ్య మాదిగ, చింత సతీష్ మాదిగ, నాయకులు మేడి కృష్ణ మాదిగ, సిరిపంగి లింగస్వామి మాదిగ, ములుగురి రాజు మాదిగ, కొండేటి గోపి మాదిగ, గుగ్గిళ్ళ సామ్సన్ మాదిగ, మోహన్ మాదిగ, గంట భిక్షపతి, మిరియాల చిన్ని మాదిగ, మొండికత్తి గోపీచంద్, గట్టు గోపి మాదిగ, విద్యాసాగర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తాం

## - సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్



**మెట్ పల్లి :** పేదలకు సాయం చేయడానికి ఫౌండేషన్ సేవలను మరింత విస్తరిస్తామని మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన పుసులూరి నవ్య అను మహిళ సహకారంతో రోడ్డు పక్కన ఉండే అభాగ్యులకు చలికాలంలో రక్షణగా దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే మరికొన్ని నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. అలాగే మెట్ పల్లి పెద్దమ్మ దేవాలయం వద్ద ఉన్న గోశాలకు నెలకు సరిపడా పశుగ్రాసం అందించారు. ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఫౌండేషన్ తో పాటు కొంతమంది ఉదార స్వభావంతో అందిస్తున్న ఆర్థిక సహాయంతో శివ కార్యక్రామాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సైనిక్ ఫౌండేషన్ సభ్యులు పోతుగంటి వినోద్, మిట్టపల్లి కార్తీక్, కోయల్కర్ హరీష్, కురుమ శెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తగినంత యూరియా వుంది

## కలెక్టర్



**సిద్దిపేట :** రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని జిల్లాలో సరిపడినన్ని యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు సూచించారు. మిర్దొడ్డి మండలం అల్వాల గ్రామంలోని రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యాసంగి సీజన్ లో ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా పగడ్బందిగా ప్రణాళిక ప్రకారం అన్ని సెంటర్ లలో యూరియా బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నాం. మీ ప్రాంతాల్లోని వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని మీ యొక్క పాసు బుక్ తీసుకుని వచ్చి యూరియా కార్డులను తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఒక ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చెయ్యాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. కౌలు రైతులు సైతం అధైర్య పడవద్దని మీరు చేస్తున వ్యవసాయ క్షేత్ర పట్టేదార్ పాస్ బుక్ లేదా జిరాక్స్ తీసుకువస్తే యూరియా అందిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న యూరియా కొరత కథనాలను నమ్మవద్దని ప్రతి రైతుకు యూరియా అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓ తదితరులు ఉన్నారు.

## నాణ్యతకు, రుచులకు కేరాఫ్ అడ్రస్ రెడ్ బకెట్




**ధర్మఘంట, డిసెంబర్ 31, సూర్యాపేట**

ఘుమఘుమలాడే రుచులతో బిర్యానీ ప్రియులకు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అతి తక్కువ ధరల కే రెడ్ బకెట్ బిర్యానీ బంపర్ ఆఫర్లు ప్రకటించింది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ రెడ్డి బేకరీ ఐస్ హబ్ పక్కన అట్టహాసంగా రెడ్ బకెట్ సిట్టింగ్ రెస్టారెంట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని బుడిగే శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రెడ్ బకెట్ బిర్యాని ప్రారంభమై భోజన ప్రియులను ఎంతో ఆకట్టుకుంది అని అన్నారు. నాణ్యత రుచి అందిస్తూ జిల్లా ప్రజలను ఇప్పటికే ఆకర్షించింది అని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా పార్సల్లకే పరిమితమైన రెడ్ బకెట్, ప్రజల మన్ననలు పొంది ప్రజల ఆశీస్సులతో నూతన రెస్టారెంట్ ని ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా బిర్యాని ప్రియుల కోసం వన్ పర్సన్ బకెట్ బిర్యానీ, మినీ రెడ్ బకెట్ బిర్యానీ 250 ఎం.ఎల్ కూల్ డ్రింక్స్ కేవలం 289 రూపాయలకు 2 పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ మినీ రెడ్ బకెట్ బిర్యానీ 400 ఏం ఎల్ ఎల్ కూల్ డ్రింక్ ని 459కే అందిస్తున్నామని, త్రీ పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ మినీ రెడ్ బకెట్ బిర్యానీ 400 ఎం.ఎల్ కూల్ డ్రింక్స్ 619 రూపాయలు, 5 పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ వన్ పర్సన్ రెడ్ బకెట్ బిర్యానీ 400 ఎం.ఎల్ కూల్ డ్రింక్ కేవలం 999 రూపాయలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆఫర్ కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కావున భోజనం ప్రియులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చరణ్, బషీర్, భరత్, వంశీ, మల్లేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ యువ కేతనం అమరుడు

## కామ్రేడ్ యానాల వీరారెడ్డి




**ధర్మఘంట, డిసెంబర్ 31, నకిరేకల్**

ఉమ్మడి నల్లగొండ జిల్లా పీ డీ ఎస్ యూ పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ యానాల వీరారెడ్డి 35వ వర్ధంతి సందర్భంగా పీ డీ ఎస్ యూ జిల్లా కమిటీ అధ్యక్షులు పోలె పవన్ అధ్యక్షతన నకిరేకల్ పట్టణంలోని అరుణోదయ పారామెడికల్ కాలేజ్ లో వీరారెడ్డి వర్ధంతి సభ జరిగింది. ఈసభలో పీ డీ ఎస్ యూ పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్, పూర్వ సహాయ కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ.. కామ్రేడ్ యానాల వీరారెడ్డి నవ యవ్వన ప్రాయంలోనే విప్లవోద్యమంలోకి అడుగు బెట్టి, సమాజ మార్పును కోరుకున్నాడని అన్నారు. విద్యార్థి నాయకుడుగా నిరంతరం విద్యార్థి సమస్యల పరిష్కారంకై అలుపెరుగని పోరాటం చేశాడాని అన్నారు. పార్టీ పిలుపందుకొని దేవరకొండకు వెళ్లి ఉద్యమ విస్తరణ చేశాడాని, నాటి సామజిక వెనకబాటుకు కారణమైన సారా కాంట్రాక్టర్ల, దళారీల దోపిడీకి వ్యతిరేకంగా పీడీత ప్రజలను ఏకం చేసి సారా వ్యతిరేక పోరాటం నడిపాడని అన్నారు. కూలీ రెట్ల పెంపు, జీతగాండ్ల సమ్మెలో అణగారిన వర్గాలను ఏకం చేశాడాని, కూలీ రేట్లను పెంచేలాచేశాడని అన్నారు. కామ్రేడ్ వీరారెడ్డి అగ్రకుల బ్రాహ్మణ ఫాసిస్ట్ మతోన్మాదాన్ని నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మతోన్మాద వ్యతిరేక సభకు దేవరకొండ, మల్లేపల్లి నుండి జన సమీకరణ కోసం తిరుగుతున్న క్రమంలో జరిగిన యాక్సిడెంట్ లో అమరుడై నేటికీ ముప్పదైదేండ్లు గడుస్తున్నదని అన్నారు. వీరారెడ్డి ఆకాంక్షించిన నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యం నెరవేరెంత వరకు ప్రజల హృదయాలలో వీరారెడ్డి స్థిరస్థాయిలో బతికే ఉంటాడని అన్నారు. నేడు దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం అత్యంత ఫాసిస్ట్ విధానాలు అనుసరిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ అభివృద్ధే దేశ అభివృద్ధిగా మోడీ విధానాలున్నాయని దుయ్యబట్టారు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను, విప్లవకారులను హత్య చేస్తున్నారని తెలిపారు. ఈ విధానాలపై వీరారెడ్డి అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని, అడవులను, దేశ వనరులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ నాయకులు రాజేష్, మల్లిక్, స్వామి, స్వప్న, అనిత, మహేశ్వరీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో సీజీఆర్ స్థాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజ నంద లాల్ పవర్

**ధర్మఘంట, డిసెంబర్ 31 సూర్యాపేట:**



పాఠశాల విద్యాశాఖ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో జిల్లా విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను వి వి యం హైస్కూల్ హుజుర్నగర్ లో మంగళవారం, బుధవారాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న పర్యావరణ స్టాలును ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పర్యావరణ అంశాల గురించి అవగాహన కల్పించి గాలి, నీరు, భూమి కలుషితం కాకుండా ప్లాస్టిక్ నివారణలో భాగస్వామ్యం కావాలని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లాలో పని చేస్తున్న పాఠశాలల వివరాలతో పాటు పాఠశాలలో చేస్తున్న కార్యక్రమాల గురించి వైజ్ఞానిక ప్రదర్శనలో సీజీఆర్ స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజ నంద లాల్ పవర్, జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్ కి సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో మెంటార్ టీచర్ విశ్వజ్ఞ చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మఘంట

## బిజినెస్

### మూడేళ్ల కనిష్టానికి రష్యా ముడి చమురు దిగుమతులు



రష్యాకు చెందిన సంస్థలపై అమెరికా తాజా ఆంక్షల నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ నెలలో ఆ దేశం నుంచి చమురు దిగుమతులు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ ప్రకారం, భారత్‌లోకి రష్యా ముడి చమురు దిగుమతులు డిసెంబర్‌లో రోజుకు దాదాపు 1.2 మిలియన్(12 లక్షల) బ్యారెళ్లకు (బీపీడీ) తగ్గుతాయని అంచనా. ఇది నవంబర్‌లో 1.84 మిలియన్(18.4 లక్షల) బీపీడీ కంటే గణనీయమైన క్షీణత. అంతేకాకుండా ఇది 2022, డిసెంబర్ తర్వాత అత్యల్పమని డేటా పేర్కొంది. క్షీణత ఉన్నప్పటికీ, డిసెంబర్‌లో రష్యా భారతదేశానికి అతిపెద్ద చమురు సరఫరాదారుగా కొనసాగుతోంది. ఇందుకు ప్రధానంగా రష్యా చమురు కంపెనీలు రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఇటీవల అమెరికా ఆంక్షలు విధించడంతో పాటు, చమురు వ్యాపారం, షిప్పింగ్‌కు ఈయూ ఆంక్షల అంతరాయం కారణాలుగా ఉన్నాయి. ఈ ఆంక్షల వల్ల రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌పీసీఎల్, హిందుస్తాన్ పెట్రోలియం, హెచ్‌పీసీఎల్-మిట్టల్ ఎనర్జీ, మంగళూరు రిఫైనరీ వంటి భారతీయ శుద్ధి కర్మాగారాలు రష్యా ముడి చమురు కొనుగోలును తాత్కాలికంగా నిలిపివేసాయి. అయితే, ఈ సంస్థలు అనుమతి లేని రష్యా సంస్థల నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తున్నాయి. ఈ తగ్గుదల తాత్కాలికమేనని, మళ్లీ రష్యా చమురు దిగుమతులు పెరగవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

### తగ్గిన ఎటిఎంలు



బ్యాంక్‌లు ఎటిఎం కేంద్రాల సంఖ్యను కుదిస్తోన్నాయి. రిజర్వు బ్యాంక్ సమాచారం మేరకు.. ఆర్థిక సంవత్సరం 2024-25లో బ్యాంక్‌లు శాఖలను పెంచుకోగా.. మరోవైపు ఎటిఎం కేంద్రాలను మాత్రంగా తగ్గించుకున్నాయి. 2025 మార్చి 31 నాటికి దేశవ్యా ప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల ఎటిఎంలు 2,51,057కి తగ్గాయి. అంతక్రితం ఏడాది 2,53,417గా ఉన్నాయి. పలు ప్రభుత్వరంగ బ్యాంకులు విలీనం కావడంతో వీటి సంఖ్య తగ్గిపోయాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామీణ, సెబీ అర్బన్, అర్బన్ ప్రాంతాల్లో ప్రభుత్వరంగ బ్యాంకులు అత్యధికంగా ఎటిఎంలను కలిగి ఉండగా.. ప్రయివేటు బ్యాంకులు మాత్రం అర్బన్, మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే ఎక్కువగా ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రయివేటు బ్యాంక్ ఎటిఎంలు 79,884 నుంచి 77,117 కు పరిమితమయ్యాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎటిఎంల శాఖ 1,34,694 నుంచి 1,33,544కు తగ్గాయి. మరోవైపు వైట్ లేబుల్ ఎటిఎంల సంఖ్య 34,602 నుంచి 36,216కి పెరిగాయి. దేశవ్యాప్తంగా బ్యాంక్ శాఖలు 2.8 శాతం పెరిగి 1.64 లక్షలకు చేరాయి.

# దక్షిణాఫ్రికాలో అమ్ముడైన 50 శాతం కార్లకు భారత మూలాలు



భారతీయ వాహనాలకు అంతర్జాతీయంగా గిరాకీ పెరుగుతోంది. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో అమ్ముడైన మొత్తం కార్లలో దాదాపు సగం భారత మూలాలు ఉన్నాయని ఓ నివేదిక తెలిపింది. అందులోనూ అమ్ముడైన కార్లలో ఎక్కువగా మహీంద్రా, టాటా బ్రాండ్లే ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రముఖ మార్కెట్ పరిశోధనా సంస్థ లైట్‌స్టోన్ నివేదిక ప్రకారం, దక్షిణాఫ్రికాలో విక్రయించిన కార్లలో సగం భారత కంపెనీలు తయారు చేసినవి లేదా భారత్‌లోనే తయారైన విడిభాగాలను ఉపయోగించిన గ్లోబల్ బ్రాండ్ల కార్లు అని పేర్కొంది. అంతేకాకుండా మహీంద్రా దక్షిణాఫ్రికాలో ప్రధాన సంస్థగా అవతరించింది, ముఖ్యంగా కంపెనీకి చెందిన పికప్ (పిక్‌అప్ ట్రక్) మోడళ్లు గతేడాది పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. దీంతో మహీంద్రా దక్షిణాఫ్రికా కార్ల మార్కెట్‌లో భారత ఉనికిని పెంచడానికి సహాయపడింది. ఇక, అంతకుముందు 2024లో దక్షిణాఫ్రికాలో అమ్ముడైన జపనీస్ బ్రాండ్ కార్లలో 84 శాతం భారత్ నుంచి దిగుమతి అయ్యాయని, కేవలం 10% మాత్రమే జపాన్‌లో తయారయ్యాయని కూడా లైట్‌స్టోన్ పేర్కొంది. జపనీస్, కొరియన్ బ్రాండ్‌ల క్రింద అమ్ముడయ్యే అనేక కార్లు వాస్తవానికి భారత్‌లోనే తయారై, ఆ తర్వాత దక్షిణాఫ్రికాకు రవాణా అయ్యాయి. 2024లో మొత్తం వాహన అమ్మకాలలో చైనీస్ కార్లు కేవలం 11 శాతం మాత్రమే ఉన్నాయి. ఇదే సమయంలో దక్షిణాఫ్రికాలో అమ్ముడైన అన్ని వాహనాలలో 36 శాతం భారత్ నుంచి దిగుమతి అయ్యాయి, ఇది దక్షిణాఫ్రికాలో స్థానికంగా తయారైన కార్ల 37 శాతం వాటాకు దాదాపు సమానం. పికప్ ట్రక్కులు మరియు తేలికపాటి వాణిజ్య వాహనాలను ఈ డేటా నుంచి వేరుచేస్తే, మార్కెట్‌లో భారత వాటా మరింత పెరుగుతుంది. లైట్‌స్టోన్ ప్రకారం, 2025 మొదటి ఐదు నెలల్లో దక్షిణాఫ్రికాలో అమ్ముడైన మొత్తం ప్యాసింజర్ కార్లలో 49 శాతం భారత్ నుంచి దిగుమతి అయ్యాయి. ఈ వాహనాలలో చాలావరకు భారత్‌కు చెందిన మారుతీ సుజుకి ప్లాంట్ల నుంచి వెళ్లాయి. స్టార్లెట్, స్టార్లెట్ క్రాస్, విట్జ్, అర్బన్ క్రూజర్ వంటి పాపులర్ టయోటా మోడళ్లను కూడా మారుతీ సుజుకి సరఫరా చేసింది. ప్రధానంగా తక్కువ కార్మిక, ఉత్పత్తి వ్యయాల కారణంగా మనదేశంలో కార్ల తయారీ చౌకగా ఉండటమే ఈ స్థాయి వృద్ధికి కారణమని నిపుణులు పేర్కొన్నారు.

# రిలయన్స్ 'ఏఐ వార్ ' మొదలు




మానవ చరిత్రలోనే ఏఐ అత్యంత కీలకమైన సాంకేతిక అభివృద్ధి అని ప్రముఖ రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ అన్నారు. భవిష్యత్తులో రిలయన్స్ సంస్థను ఏఐ-నేటివ్ డీప్-టెక్ సంస్థగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు ఆయన తెలిపారు. దీని లక్ష్యం, కంపెనీ పూర్తిస్థాయిలో కృత్రిమ మేధస్సు(ఏఐ) కేంద్రంగా ఉంటుందన్నారు. ఈ మేరకు మంగళవారం రిలయన్స్ సంస్థ నుంచి ఏఐ మేనిఫెస్టోను ముఖేష్ అంబానీ ఆవిష్కరించారు. ఈ మేనిఫెస్టో రిలయన్స్ సంస్థలోని 6 లక్షలకు పైగా ఉద్యోగుల ఉత్పాదకతను 10 రెట్లు మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని, దేశ ఆర్థికవ్యవస్థ, సమాజంపై 10 రెట్లు సానుకూల ప్రభావాన్ని సృష్టించగలదని ఆయన అన్నారు. దేశంలోని ప్రతి భారతీయుడికి తక్కువ ఖర్చుతో ఏఐని అందించే నినాదంతో పాటు, ఏఐని సురక్షితంగా, విశ్వసించే, బాధ్యతాయుతమైన టెక్నాలజీగా అందించడమే రిలయన్స్ ప్రధాన సంకల్పమని ముఖేష్ అంబానీ వెల్లడించారు. దేశంలో డిజిటల్ విప్లవాన్ని సృష్టించిన తరహాలోనే భారత ఏఐని ముందుండి నడిపిస్తామని అంబానీ స్పష్టం చేశారు. ఏఐ మేనిఫెస్టో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మాత్రమే కాదు, రిలయన్స్ సంస్థలో పనిచేసే విధానాన్ని మార్చడం గురించి అని ఆయన వివరించారు. రిలయన్స్ సంస్థ ఏఐ మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ.. రెండు దశల్లో ఏఐని అభివృద్ధి చేస్తామని అంబానీ చెప్పారు. మొదటి దశలో విసుగనిపించే, పునరావృతమయ్యే పనిని తొలగించడానికి, ఉద్యోగులు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి, వేగంగా, చురుగ్గా పనిచేయడానికి ఏఐని ఉపయోగిస్తాం. అయితే, ఏఐ వినియోగం ఎంత విస్తృత్వమంగా ఉన్నప్పటికీ, అంతిమ నిర్ణయాలకు సంబంధించి మనుషులే బాధ్యత వహిస్తారు. ఏఐ ఉద్యోగులకు పనిలో సహకారం అందిస్తుందని, వారిని భర్తీ చేయదని అంబానీ పేర్కొన్నారు. ఈ దశలో ప్రధానంగా సంస్థ అంతర్గతంగా ఉద్యోగుల పనితీరులో కీలకమైన మార్పులు చేయడమన్నారు. తయారీతో పాటు సరఫరా, అమ్మకాలు, నియామకాల్లో మానవ శ్రమను తగ్గించి, వేగంగా నిర్ణయాలు తీసుకునే పనిని ఏఐ ఏజెంట్లు చూసుకుంటాయి. డేటాపై ఆధారపడి ఏఐ పనులను వేగంగా నిర్వహిస్తుంది, మనుషుల జవాబుదారీతనాన్ని తగ్గిస్తుంది.

# చరిత్ర సృష్టించిన క్రిస్ లిన్




ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ క్రిస్ లిన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. బిగ్ బాష్ లీగ్‌లో 4000 పరుగుల మైలురాయిని తాకిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. 2025-26 ఎడిషన్‌లో భాగంగా బ్రిస్బేన్ హీట్‌తో ఇవాళ (డిసెంబర్ 31) జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు (అడిలైడ్ స్ట్రైకర్స్‌కు ఆడుతూ). ఈ మ్యాచ్‌లో 41 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో అజేయమైన 79 పరుగులు చేసిన లిన్.. చారిత్రక మైలురాయిని తాకడంతో పాటు తన జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించాడు. బిగ్ బాష్ లీగ్ కెరీర్‌లో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన లిన్ 149.77 స్ట్రయిక్‌రేట్‌తో 32 అర్ద సెంచరీలు, సెంచరీ సాయంతో 4065 పరుగులు చేశాడు.
మొత్తం టీ20 కెరీర్‌లో 300 మ్యాచ్‌లు ఆడిన లిన్.. 57 అర్ధ శతకాలు, 6 శతకాల సాయంతో 8636 పరుగులు చేశాడు. పవర్ హిట్టర్‌గా పేరున్న లిన్ ఐపీఎల్‌లోనూ మెరుపులు మెరిపించాడు. 2012-21 మధ్యలో 42 మ్యాచ్‌లు ఆడి 140.6 స్ట్రయిక్‌రేట్‌తో 10 అర్ధ సెంచరీల సాయంతో 1329 పరుగులు చేశాడు. మ్యాచ్ విషయానికొస్తే.. లిన్ చెలరేగడంతో బ్రిస్బేన్ హీట్‌పై అడిలైడ్ స్ట్రయికర్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ చేసిన హీట్.. జేమీ ఓవర్టన్ (4-0-19-3), లియామ్ స్కాట్ (4-0-12-2), హసన్ అలీ (4-0-29-2), లూక్ వుడ్ (4-0-19-1), మాథ్యూ షార్ట్ (0.4-0-1-1) దెబ్బకు 19.4 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌటైంది. హీట్ ఇన్నింగ్స్‌లో తొమ్మిదో నంబర్ ఆటగాడు కుహ్నేమన్ (31 నాటౌట) టాప్ స్కోరర్‌గా నిలువగా.. మరో ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అడిలైడ్ 14.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. క్రిస్ లిన్ (79 నాటౌట్) మెరుపు అర్ధ శతకంతో అడిలైడ్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు.

### విధ్వంసకర శతకంతో విరుచుకుపడిన కృనాల్ పాండ్యా

ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీకి గ్రేట్ న్యూస్ అందుతుంది. ఆ ఫ్రాంచైజీ స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. బ్యాట్‌తో పోలిస్తే బంతితో మెరుగ్గా రాణించే కృనాల్.. విజయ్ హజారే ట్రోఫీలో బ్యాట్‌తోనూ చెలరేగుతున్నాడు. ఈ టోర్నీలో వరుసగా బెంగాల్ (63 బంతుల్లో 57), ఉత్తర్‌ప్రదేశ్‌పై (77 బంతుల్లో 82) అర్ధ సెంచరీలు చేసిన అతను.. ఇవాళ (డిసెంబర్ 31) హైదరాబాద్‌పై మరింత రెచ్చిపోయి విధ్వంసకర శతకం బాదాడు. కేవలం 63 బంతుల్లోనే 18 ఫోర్లు, సిక్సర్ సాయంతో అజేయమైన 109 పరుగులు చేశాడు. కృనాల్‌కు ఓపెనర్లు నిత్యా పాండ్యా (122), అమిత్ పాసి (127) సెంచరీలు కూడా తోడవ్వడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కృనాల్ జట్టు బరోడా భారీ స్కోర్ (417-4) చేసింది. ఇదే బరోడా జట్టులో సభ్యుడైన టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మ ఈ మ్యాచ్‌లో నిరాశపరిచాడు. 6 బంతులు ఎదుర్కొని ఖాతా కూడా తెరవలేకపోయాడు. నిత్యా, పాసి, కృనాల్ మెరుపు శతకాలతో కదంతొక్కడంతో హైదరాబాద్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. కెప్టెన్ మిలింద్ 2, త్యాగరాజన్, వరుణ్ గౌడ్ తలో వికెట్ తీశారు.



## స్పోర్ట్స్

### 2026 టీ20 ప్రపంచకప్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టు ప్రకటన




వచ్చే ఏడాది (2026) ఫిబ్రవరిలో భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల ఆఫ్ఘనిస్తాన్ జట్టును ఇవాళ (డిసెంబర్ 31) ప్రకటించారు. ఈ జట్టును స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ముందుండి నడిపించనున్నాడు. స్టార్ ఆటగాళ్లు గుల్బదిన్ నైబ్, నవీన్ ఉల్ హక్ రీఎంట్రీ ఇచ్చారు. 20 ఏళ్ల వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్ ఇషాక్ కొత్తగా జట్టులోకి వచ్చాడు. తాజాగా జింబాబ్వే సిరీస్‌లో ఆడిన షరాఫుద్దీన్ అష్రఫ్, ఫరీద్ అహ్మద్ మాలిక్, బషీర్ అహ్మద్, ఇజాజ్ అహ్మద్, అహ్మద్‌జాయ్‌కు ఈ జట్టులో చోటు దక్కలేదు. మొత్తంగా ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన ఈ ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఛాంపియన్ జట్లకు సైతం వణుకు పుట్టిస్తుంది. ఈ జట్టులో రషీద్ ఖాన్ సహా చాలామంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. నూర్ అహ్మద్, సెదిఖుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూఖీ, రహ్మానుల్లా గుర్బాజ్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఇబ్రహీం జద్రాన్ లాంటి ప్లేయర్లు ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సత్తా ఉన్న ఆటగాళ్లు. పైగా వీరికి భారత్, శ్రీలంకలో పరిస్థితులపై సరైన అవగాహన కూడా ఉంది. అందుకే ఈ ఆఫ్ఘనిస్తాన్ జట్టును చూసి భారత్ సహా మిగతా జట్లన్నీ అప్రమత్తం అవుతున్నాయి.

2026 టీ20 ప్రపంచకప్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టు..

రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సదిఖుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్-ఉల్-హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమాల్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రహ్మాన్, దర్వీష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్

రిజర్వ్ ఆటగాళ్లు: అల్లా ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియా ఉర్ రహ్మాన్ షరీఫీ.

ఇదిలా ఉంటే, ఈ ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్-డిలో పోటీపడనుంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యూఏఈ, కెనడా జట్లు కూడా ఉన్నాయి. ఈ టోర్నీలో ఆఫ్ఘనిస్తాన్ తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌తో చెన్నైలో ఆడనుంది. ప్రపంచకప్‌కు ముందు (జనవరి 19 నుంచి) ఇదే ఆఫ్ఘనిస్తాన్ జట్టు యూఏఈ వేదికగా వెస్టిండీస్‌తో 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కూడా ఆడనుంది.

ధర్మఘంట



# ఏంటీ రాజాసాబ్ క్లైమాక్స్ అంతసేపు ఉందా..? ప్రభాస్ ఫ్యాన్స్‌కు క్రేజీ న్యూస్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ డైరెక్టర్ మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న చిత్రం రాజాసాబ్ పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ సినిమాలో మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్దికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది మారుతి టీం. రాజాసాబ్ క్లైమాక్స్ 35-40 నిమిషాలుంటుందని చెప్పి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. పాట తర్వాత క్లైమాక్స్ మొదలువుతుంది. చాలా విషయాలు జరుగుతుంటాయి. సినిమా కథనంలోని కీలక విషయాలను చూపించే క్రమంలోయాక్షన్, డ్రామా సన్నివేశాలతో క్లైమాక్స్ ఉంటుంది. మొత్తం ఎపిసోడ్ చాలా నీట్‌గా ఉండటంతో ఎలాంటి సాగదీసిన ఫీలింగ్ అనిపించదు. ప్రేక్షకులు పరకాయ ప్రవేశం చేసేలా క్లైమాక్స్ ఉంటుంది.. అందరిని ఇంప్రెస్ చేయడం పక్కా అని చెప్పుకొచ్చాడు. ఇపుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

# రూ. 100 కోట్లు కొల్లగొట్టిన ఆటో డ్రైవర్ కథ.. హిందీలోకి గుజరాతీ బ్లాక్ బస్టర్ 'లాలో'




సినిమా రంగంలో అప్పుడప్పుడు కొన్ని చిన్న చిత్రాలు అద్భుతాలు సృష్టిస్తుంటాయి. భారీ స్టార్ కాస్ట్, వందల కోట్ల ఖర్చు లేకపోయినా.. కేవలం బలమైన కథ, కథనంతో ప్రేక్షకులను మెప్పించవచ్చని నిరుపిస్తాయి. అయితే ఈ కోవలోనే వచ్చిన గుజరాతీ చిత్రం 'లాలో-కృష్ణ సదా సహాయతే' (ఝశ్రీశీ ఖతీఅంష్ట్రఖ ఝఖఝ ఝఖష్ట్రుఝఎ్ఘవ). కేవలం 50 లక్షల రూపాయల అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన నాటి నుంచే థియేటర్ల వద్ద కాసుల వర్షం కురిపించింది. దీంతో గుజరాత్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. గుజరాతీ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా ఇది అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అయితే గుజరాత్‌లో సాధించిన ఈ భారీ విజయాన్ని చూసి బాలీవుడ్ సైతం విస్తుపోయింది. దీంతో సినిమాలోని కంటెంట్‌కు ప్రేక్షకులు ఫిదా కావడంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని హిందీలోకి డబ్ చేసి దేశవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే 'లాలో' హిందీ వెర్షన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి హిందీ ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. జనవరి 09న థియేటర్‌లలో విడుదల కాబోతుంది. ఈ చిత్రానికి అంకిట్ సఖియా దర్శకత్వం వహించగా, జాతీయ అవార్డు గ్రహీత మానసి పరేఖ్ నిర్మాతగా వ్యవహరించారు. కారన్ జోషి కథానాయకుడిగా నటించగా, రీవా రాచ్ కథానాయికగా మెప్పించారు. శ్రుహద్ గోస్వామి కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్ర కథానాయకుడు (కారన్ జోషి) ఒక ఆటో డ్రైవర్. అతను ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ ఉంటాడు. అంతేకాక గతంలో జరిగిన కొన్ని విషయాలు అతడిని వెంటాడుతుంటాయి, ఆ బాధ నుంచి అతను ఎప్పుడూ బయటపడలేకపోతుంటాడు. ఈ క్రమంలోనే అనుకోకుండా ఒక రోజు ఆ ఆటో డ్రైవర్ ఒక ఫామ్‌హౌస్‌లో చిక్కుకుపోతాడు. బయటికి రావడానికి అతను అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ సాధ్యం కాదు. సరిగ్గా ఆ సమయంలోనే అతడికి మానవ రూపంలో ఉన్న శ్రీకృష్ణుడు దర్శనం ఇస్తారు. ఆ తర్వాత వీరిద్దరి మధ్య స్నేహం మొదలవుతుంది. శ్రీకృష్ణుడు తన అద్భుతమైన లీలలు, మాటల ద్వారా ఆ ఆటో డ్రైవర్‌ను ముక్తి మార్గం వైపు నడిచేలా చేస్తాడు. శ్రీకృష్ణుడి అండదండలతో ఆ డ్రైవర్ తన గతం తాలూకూ బాధలు, తన మనసులోని అలజడిని అధిగమిస్తాడు. కొత్త ఆశలు, ధైర్యంతో జీవితంలో ముందుకు సాగడం ప్రారంభిస్తాడు. ఒక ఆటో డ్రైవర్ జీవితంలో దైవ శక్తి జోక్యం, భక్తి, స్నేహంతో అతను ఎలా మార్పు చెందాడు అనేదే ఈ 'లాలో-కృష్ణ సదా సహాయతే' చిత్ర కథాంశం. ఈ భావోద్వేగపూరితమైన కథే సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది.

# న్యూ ఇయర్‌లో నయా జోష్.. విశ్వక్ సేన్ పొలిటికల్ డ్రామా



టాలీవుడ్‌లో ఉన్న యంగ్ మల్టీ టాలెంటెడ్ యాక్టర్లలో ఒకరు విశ్వక్ సేన్. కెరీర్ మొదట్లో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న ఈ మాస్ కా దాస్‌కు 2025 ఇయర్ మాత్రం నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. ఈ ఏడాది విడుదలైన లైలా బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ప్రస్తుతం ఫంకీ సినిమానే ఆశలు పెట్టుకోగా.. ఈ మూవీ 2026 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా కొత్త సంవత్సరం కొత్త ఎనర్జీతో నయా ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయబోతున్నాడు విశ్వక్ సేన్. ఈ సారి పొలిటికల్ డ్రామా నేపథ్యంలో సినిమా చేయబోతున్నట్టు ప్రకటించాడు. పిండం సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన డైరెక్టర్ సాయి కిరణ్ దైదా ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నాడు. పిండం సినిమాను నిర్మించిన కలాహి మీడియా ఈ చిత్రాన్ని నిర్మించనుంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జనవరి 1న సాయంత్రం 5 గంటలకు అనౌన్స్‌మెంట్ టీజర్‌ను లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. సింహాసనం ఫొటోను ప్రీ లుక్‌లో చూడొచ్చు. సాయి కిరణ్ దైదా చెప్పిన కథ ఇంప్రెస్ చేయడంతో విశ్వక్ సేన్ ఒకే చెప్పేశాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే విశ్వక్ సేన ఖాతాలో ఈ నగరానికి ఏమైంది 2 కూడా ఉంది.



## తెలుగు సినిమాల సౌండ్ ప్రపంచవ్యాప్తంగా వినిపించాలి

'వరుసగా మూడు విజయాలు అందుకున్న తర్వాత అదే ఉత్సాహంలో మీ ముందుకు మరో అదిరిపోయే సినిమాని తీసుకొద్దాం అనుకున్నాను. కానీ, 2024లో జరిగిన ఒక యాక్సిడెంట్ జరగడం వల్ల నేను షూటింగ్ కి దూరమయ్యాను. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. అయితే అదే సమయంలో మా బృందంతో కలిసి ఈ 'అనగనగా ఒక రాజు' కథ రాసుకోవడం జరిగింది. మీ అందరి ప్రేమతోనే మేము ఈ సినిమా షూటింగ్ ని సరదాగా ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. జనవరి 14న విడుదలవుతున్న 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని మీరు కుటుంబంతో కలిసి చూసి ఆనందిస్తారని మేము ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం' అన్నారు యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.జనవరి 14న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లో 'రాజు గారి పెళ్లి రిసెప్షన్ వేడుక'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. నేను ప్రేక్షకుల నుంచి వచ్చిన వాడినే. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలైతే థియేటర్ కి వెళ్ళి చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు, నా సినిమా విడుదలవుతుండటం సంతోషంగా ఉంది. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి వల్లే ఇంతటి వినోదంతో నిండిన ఈ చిత్రాన్ని సంక్రాంతి పండుగకు తీసుకొస్తున్నాం. సంక్రాంతికి సినిమా అంటేనే వినోదం. అందులో ఒక వైబ్ ఉంటుంది. ఈ సంక్రాంతికి విడుదలవుతున్న చిరంజీవి గారి 'మన శంకర వరప్రసాద్ గారు', ప్రభాస్ గారి 'ది రాజా సాబ్'తో పాటు అన్ని సినిమాలు విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొని వస్తుంది. తెలుగు సినిమాల సౌండ్ ప్రపంచవ్యాప్తంగా వినిపించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

# ప్రభాస్-పవన్ మల్టీస్టారర్ చిత్రం హీరోయిన్‌గా అందాల నిధి అగర్వాల్..!



'రాజా సాబ్' సినిమాతో ప్రేక్షకులను మరోసారి ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమవుతోంది హీరోయిన్ నిధి అగర్వాల్. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న ఈ హారర్ థ్రిల్లర్ మూవీలో ముగ్గురు హీరోయిన్లలో ఒకరిగా నిధి నటించింది. 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్లలో భాగంగా నిధి అగర్వాల్ ఎక్స్ (ట్విటర్) వేదికగా అభిమానులతో ముచ్చటించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల పవన్ కల్యాణ్ సరసన 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటించిన నిధి, ఇప్పుడు ప్రభాస్‌తో 'రాజా సాబ్'లో కనిపించనుంది. ఆదివారం (డిసెంబర్ 28) సాయంత్రం ఎక్స్‌లో ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానాలు ఇస్తూ, తన మనసులోని కోరికలను కూడా బయటపెట్టింది. ఈ సందర్భంగా ఓ అభిమాని "తెలుగులో మీ డ్రీమ్ మల్టీస్టారర్ కాంబినేషన్ ఏది?" అని అడగ్గా, నిధి స్పందిస్తూ "పవన్ కల్యాణ్ సర్, ప్రభాస్ సర్, నేను.. డైరెక్షన్ సందీప్ రెడ్డి వంగా (ా=ఎ)" అంటూ సమాధానం ఇచ్చింది. ఈ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులతో సరదాగా మాట్లాడిన నిధి, బ్రేక్‌ఫాస్ట్ డేట్ ప్రశ్నకూ ఆసక్తికరంగా స్పందించింది. "ఇడ్లీ కోసం పూర్ణ టిఫిన్ సెంటర్‌కు ఎప్పుడు వెళ్తారు?" అన్న ప్రశ్నకు "రేపు? బ్రేక్‌ఫాస్ట్ డేట్" అంటూ రిప్లై ఇచ్చింది. మరో అభిమాని డిన్నర్‌కు తీసుకెళ్తే ఎలా ఉంటుందని అడగ్గా, "ఎప్పుడు వెళ్దామనుకుంటున్నారు? ప్లాన్ చేయండి" అంటూ నవ్వులు పూయించింది. ఇదిలా ఉండగా, ప్రభాస్ సినిమాలపై తన అభిప్రాయాన్ని కూడా నిధి వెల్లడించింది. "ప్రభాస్ మూవీస్‌లో మీకు ఎక్కువగా నచ్చిన సినిమా ఏది?" అని అడిగిన ప్రశ్నకు ఆమె 'సలార్' అని సమాధానమిచ్చింది. అలాగే ప్రభాస్‌ను "ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్"గా పేర్కొన్న నిధి .. పవన్ కల్యాణ్, ప్రభాస్ ఇద్దరూ తమ అభిమానులను అమితంగా ప్రేమిస్తారని ప్రశంసించింది. నిధి అగర్వాల్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారి, అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108